ANDHRA PRADESH

స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

101361

కేంద్ర సాహిత్య అకాడమీవారి రచయితల పరిచయ గ్రంథ ప్రచురణ

న్యూఢిల్లీ, మార్చి 12: కేంద్ర సాహిత్య అకాడమీవారు భారతీయ రచయిత పరిచయ గ్రంథాన్ని ప్రచురించారు. ఇందులో 5500 మందికి పైగా రచయితలు పరిచయం చేయబడ్డారు. ఏ భారతీయ భాషలోగాని, ఇంగ్లీషులోగాని ఒక పుస్తకం - అంతకుమించి ప్రచురించిన వారంతా యీ పరిచయ గ్రంథంలో చేర్చబడ్డారు.

ప్రాగాటూల్స్ కార్మిక సమ్మె తలంపు విరమణ

హైద్రాబాద్, మార్చి 12

రేపు ప్రారంభం కావలసిఉన్న ప్రాగాటూల్స్ కార్మికులసమ్మె విరమించబడింది. మార్చి 27న డైరెక్టర్లబోర్డు సమావేశమై కార్మికుల లోక్కెలను పరిశీలించగలదని జనరల్ మేనేజర్ నుండి అందిన లేఖను యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో యీ రాత్రి చర్చించి సమ్మె తలంపు విరమించారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోఉన్న ప్రాగాటూల్స్‌లో 17.0 మంది పనిచేస్తున్నారు.

సంపుటి: 14 సంచిక: 68 : : హైద్రాబాద్, సోమవారం 13 - 3 - 1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

"ఇక విభేదాలు లేవు": అల్లూరి, కాసు, ఏ.సిల ఏకగ్రీవ ప్రకటన

మంత్రివర్గవిస్తరణకు హైకమాండు ఒప్పుకోలు: సాదికలీ ఆశాభావం

నెహ్రూ రాక తరువాతనే రవాణా మంత్రి రాజీనామా వ్యవహారంపై నిర్ణయం

శాసనసభా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

హైద్రాబాద్, మార్చి 12

"ఇక విభేదాలులేవు, సామరస్యంతో పనిచేయడమే ముందుమార్గం" అని యీ ఉదయం రాష్ట్ర శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటి సభలో భిన్నవర్గాలకు చెందిన నాయకులు, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి సాదికలీ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌నందలి రెండు వర్గాలకు విభేదాలు సమసి సామరస్యం కుదిరినందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం మిక్కిలి సంతోషపడుచున్నదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడిచ్చట అన్నారు.

నేటి ఉదయమే ఢిల్లీనుండి యిచటికి విచ్చేసిన శ్రీ సాదిక్ అలీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కోరికపై రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో మట్లాడుచు పైవిధంగా తెలిపారు నూతన కార్యవర్గమును ఎన్నుకొను నిమిత్తం శాసనసభా కాంగ్రెస్ పక్షం నేడిచట శాసనసభా భవనమందలి పార్టీకార్యాలయంలో సమావేశమైంది.

"ఇరు వర్గాలలో సామరస్యము కుదిరినవార్త విని శ్రీ నెహ్రూ మిక్కిలి సంతసిస్తారు. అంతేగాదు ప్రజలుకూడ కడు సంతసిస్తారు. ఏలనన ప్రజాస్వామ్యానికై పాటుపడు ఏపార్టీకూడ దేశంలోలేదు" అన్నారు సాదిక్ అలీ.

ఇతర రాజకీయపక్షాలు, పత్రికలు కాంగ్రెస్ వారిలోని విభేదాలను గోరంతను కొండంత చేస్తాయి. కాని కాంగ్రెస్‌వాదులు దేశ ప్రజాస్వామ్యానికోరి తమ విభేదాలను మరచిపోగలరని వారు గుర్తుంచుకోవాలి.

నూతన కార్యవర్గ సభ్యులను యీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొనుటజరిగింది. పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కార్యవర్గమునకు ఎన్నుకోబడవలసిన పేర్లను ప్రతిపాదించగా ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బలపరిచారు.

వర్గవిభేదాలు అంతమయ్యాయి

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పళ్లంరాజు యీ సందర్భంగా ఉపన్యసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులందుగల విభేదాలను తొలగించుటకు కృషి చేసిన కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎం.వి. కృష్ణప్పను, శ్రీ రామిరెడ్డి ఎం.పి (మైసూర్)ని అభినందించారు. వీరిద్దరు చేసిన కృషివల్లనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో సామరస్యం కుదిరిందన్నారు శ్రీ పళ్లంరాజు ఇపుడు సాధించబడిన యీ సామరస్యం సంస్థ భవిష్యదభివృద్ధికి దోహదకారి కాగలదని శ్రీ పళ్లంరాజు అన్నారు.

ఇరుపక్షాలకు చెందిన సభ్యులు ఒక అంగీకారానికి రావాలని నిర్ణయము కలిగియున్నందుకు తాను సులభముగా అంగీకారం కుదుర్చగలిగినట్లు, విభేదాలను తొలగించుటలో తన పాత్ర యేమంత ముఖ్యమైనది కాదట్లు శ్రీ కృష్ణప్ప అభిప్రాయం వెలిబుచ్చుతూ ఇపుడు అన్ని విభేదాలు సమసిపోయినందుకు తనకు సంతోషం కలిగిందన్నారు.

శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, బ్రహ్మానందరెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డి యీ సమావేశములో మాట్లాడుచు అందరు గతాన్ని మరచి, విభేదాలను విస్మరించి సంస్థ యొక్కయు, ప్రజల యొక్కయు, దేశము యొక్కయు శ్రేయస్సుకై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు యింతటితో అంతమయ్యాయని వారు ప్రకటించారు. ఇకపై రాబోవు ఎన్నికలందు కాంగ్రెస్‌ను గెలిపించుటకు ప్రజాసహకారమును పొందు నిమిత్తము అందరు కలసికట్టుగా పని చేయాలని కూడ వారు తీర్మానించారు.

నూతన కార్యవర్గ సభ్యులు

నూతన కార్యవర్గ ఉపనాయకులుగా శ్రీయుతులు బిక్కిని వెంకటరత్నం, పి. నరసింగరావు, టి. ఎన్. వెంకట సుబ్బారెడ్డి; ప్రధాన కార్యదర్శులుగ శ్రీ యుతులు పి. విశ్వేశ్వరరావు, డా॥ లక్ష్మీనర్సయ్య, ఎస్ సిద్దారెడ్డి; కోశాధికారిగ శ్రీ అలపాటి వెంకట రమణయ్య; చీఫ్ విప్‌గ శ్రీ కల్లూరి సుబ్బారావు; విప్స్‌లుగ శ్రీయుతులు లక్ష్మణదాస్, అచ్యుత రామయ్య (శాసనసభ), వెంకట సుబ్బయ్య (శాసన మండలి); సభ్యులుగ శ్రీయుతులు కె. విజయభాస్కరరెడ్డి, ఎన్. వి. జగన్నాథమ్, భట్టం శ్రీరామమూర్తి, పగిడకోటయ్య, జి. జగన్నాథం, కె. అప్పుడొర, డి. హనుమంతరావు, టి హయగ్రీవాచారి, షహబుద్దీన్ అహమద్ ఖాన్, కె. పున్నయ్య, కె. రామయ్య. గోపాల్ రావు ఎర్రోజే, శ్రీమతులు సి. అమ్మన్నరాజా, కె. రామసుబ్బమ్మ, టి. ఎన్. సదాలక్ష్మి ప్రకటింపబడినారు

అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించుటకై పార్టీ నాయకుడు శ్రీ డి. సంజీవయ్య శ్రీమతి ఫైజున్నిసా బేగంను, శ్రీమతి ఎన్. సంజీవరావును, శ్రీమతి షహజహాన్ బేగంను, శ్రీ ఎస్.ఎమ్. విలియంస్‌ను నామినేట్ చేశారు.

ఆంతకుముందు పండిత్ పంత్ మృతికి సంతాపం తెలుపు ఒక తీర్మానం మోదింపబడింది. సభ్యులు రెండు నిముషాలు మౌనముద్ర వహించారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ యిరు వర్గాలందు సామరస్యం కుదిరినందున కాంగ్రెస్ అధిష్ఠానవర్గం మంత్రివర్గ విస్తరణను అంగీకరించుటలో యేయిబ్బందియులేదని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుచు రెండు వర్గాలలో అంగీకారం కుదిరినట్లు కాంగ్రెస్ అధ్యక్షులకు నిన్ననే తెలుపబడినట్లు ఆయన వెల్లడించారు.

శ్రీ పట్టాభిరామారావు రాజీనామా వ్యవహారం

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కామరాజు ప్రధానుల సమావేశంలో పాల్గొని లండన్‌నుండి తిరిగి వచ్చిన తరువాతనే రవాణా, విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. వి. పట్టాభిరామారావు రాజీనామావిషయం తేల్చబడగలదని, రాజీనామా విషయంలో ముఖ్యమంత్రి ప్రధాని సలహాను కోరారని, ప్రధానినిగాని, అధిష్ఠాన వర్గమునుగాని సలహా కోరుటకు ముఖ్యమంత్రి హక్కువుందని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

కాంగోనాయకుల గుండ్రబల్ల సమావేశం

కాంగోసమస్యా పరిష్కారమునకు విదేశీజోక్యములేకుండ కాంగో నాయకులందరు ఒకగుండ్రబల్ల సమావేశంలో కూడి చర్చించుకొనుటే ఉత్తమమార్గమని శ్రీ దయాళ్ అభిప్రాయ పడ్డారు.

కాంగో యందలి సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్ న్యూయార్క్‌కు వెళ్తూ నిన్న యిచటికి వచ్చారు. వీరు కాంగోపరిస్థితులను న్యూయార్క్‌కు వెళ్ళి దాగ్ హామర్‌షెల్డుకునివేదిస్తారు. శ్రీదయాళ్ కొందరు కామన్వెల్తు ప్రధానులతో యిచట చర్చలు జరిపినతర్వాత మంగళవారం న్యూయార్క్‌కు బయలుదేరుతారు.

"ఇది సాధారణప్రయాణమే జనరల్ అసెంబ్లీలో కాంగోసమస్య చర్చించబడినపుడు నేనున్యూయార్క్‌లో నుంటిని మళ్ళీ ఆతరుణం రానున్నందున న్యూయార్క్‌లో నుండుట మంచిదని వెళ్ళుచున్నాను." అని లండన్ విమానాశ్రయంలో శ్రీ దయాళ్ అన్నాడని ర్యూటర్ వార్త.

అంతర్జాతీయ సమితి జోక్యంకలిగించుకోకున్న కాంగోనందలి పరిస్థితి యింకా విషమించేదని విలేఖరులకు శ్రీ దయాళ్ చెప్పారు.

సమితి కాంగోకు వెళ్లినపుడు కొందరు కాంగో రాజకీయవేత్తలు సమితి అధికారవిషయంలో దురభిప్రాయం కలిగియుండిరని, సమితికి అధికారం లేకున్నవిషయాలు అదినిర్వహించాలని వారాశించారని, ఉదాహరణకు సమితిసేనలు కటాంగాలోకి వెళ్ళాలని వారాశించారని, అయినాశాంతిపని చేయలేదని శ్రీ దయాళ్ అన్నారు.

గుజరాతేతరులకు హిందీలో బోధన

గుజరాత్ విశ్వవిద్యాలయ సెనేట్ నిర్ణయం

అహమదాబాదు, మార్చి 12

గుజరాతీ మాతృభాషకాని విద్యార్థులు హిందీని బోధనా భాషగా ఎన్నుకొనుటకు వీలు కల్పించాలని మొన్న గుజరాత్ విశ్వవిద్యాలయ సెనేట్ నిర్ణయించింది. రాష్ట్రం వెలుపలి నుండి చాలా మంది విద్యార్థులు గుజరాత్‌లోకి వచ్చుచున్నందున వారికి బోధనా సౌకర్యాలు కల్పించి విశ్వవిద్యాలయము మిగతా విశ్వవిద్యాలయాలకు మార్గదర్శి కావాలని శ్రీ జనాభాయ్ దేశాయి సూచించగా సెనేట్ యీ సూచనను 49-29 ఓట్ల తేడాతో అంగీకరించింది.

లావోస్‌పై తటస్థ దేశాల కమిషన్

కాంబోడియా-బర్మా దేశాలు పాల్గొనకున్న భారత, ఇండోనేషియాలనాహ్వానించాలని సౌవన్నఫౌమా సూచన

ప్నాంపెన్, మార్చి 12

లావోస్‌పై తటస్థదేశాల కమిషన్‌లో కాంబోడియా, బర్మాలు పాల్గొనకూడదని ఖచ్చితంగా నిర్ణయించుకున్నట్లయితే భారత, ఇండోనేషియా దేశాలను అందుపాల్గొనుటకు ఆహ్వానించాలని మాజీ లావోస్ ప్రధాని సౌవన్నఫౌమా నిన్న సూచించారు.

జనరల్ ఫౌమితో సౌవన్‌తో చర్చలు జరిపినతరువాత ఒక ఫ్రాంస్ విలేఖరితోమాట్లాడుచు కాంబోడియా, బర్మా స్నేహితులను మనము ఒప్పించి చేయలేము. వారుతప్పక తటస్థదేశాల కమిషన్‌లో పాల్గొంటారని ఆశిస్తున్నాం. అలా కాకున్న భారత ఇండోనేషియా దేశాలను ఆహ్వానించుట మంచిదని యువరాజు సౌవన్న ఫౌమా అన్నారు.

లావోస్ తటస్థత్వమును పరిరక్షించుటకు కాంబోడియా, బర్మా, మలయా దేశాలతోకూడిన కమిషన్‌ను నియమించాలని లావోస్ రాజు సవాంగ్‌వట్ హాజా యీ మధ్య నే ప్రతిపాదించారు.

లావోస్‌లో శాంతి నెలకొనగలదను నమ్మకముండిందని, కాని యిపుడు శీఘ్రచర్య తీసుకోవాల్సిన అవసరమున్నదని సౌవన్నఫౌమా అన్నారు.

తాను జనరల్ ఫౌమితో కుదుర్చుకున్న ఒడంబడికను కమ్యూనిస్టు అనుకూల పాథెట్ - లావోపార్టీ అంగీకరించ గలదను ఆశ తనకుండినట్లు సౌవన్న ఫౌమా చెల్లడించారు.

కాంబోడియా రాజ్యాధినేత నోరోడోం సిహనోక్ ప్రతిపాదించిన 14 రాజ్యాల సమావేశముకూడ వీలైనచో తటస్థ రాజ్యాల కమిషన్ సమావేశమైనపుడే జరుపాలని యువరాజుచెప్పారు. అలాగైతే 14 రాజ్యాలు కమిషన్‌కు సూచనలు చేయవచ్చు.

వియంటియేన్‌నుండి నూతన వర్గాన్ని ఆహ్వానించిన తర్వాత వచ్చే బుధవారం హాంగ్‌కాంగ్, రంగూన్, న్యూఢిల్లీ, కెయిరో, ప్యారిస్, లండన్ పర్యటనకు బయలు దేరనున్నట్లు యువరాజు వెల్లడించారు.

ఢిల్లీలో తెలుగు రచయితల గోష్ఠి

న్యూఢిల్లీ, మార్చి 12

కొన్నాళ్ల క్రితం న్యూఢిల్లీ ర. సి. న ఆధ్వర్యాన జరిగిన రచయితల గోష్ఠికి రాజ్యసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి అయిన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీయుతులు కొత్తపల్లి వీరభద్రరావు, అబ్బూరి వరదరాజేశ్వరరావు, ఏబ్బూరి సుబ్రహ్మణ్యం బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు, సెట్టి ఈశ్వరరావు, పురాణం సుబ్రహ్మణ్య శర్మ, డి. రామలింగం, వడ్డాది శ్రీరామ చంద్రమూర్తి, మాన్సు, మానేపల్లి కాశాచారి మున్నగు రచయితలు పాల్గొన్నారు. శ్రీ రామానుజరావు గారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యకలాపాలు వివరించారు. ర. స. న సభ్యులు కీ॥ శే॥ గురజాడ అప్పారావుగారి శత వార్షిక జయంతిని దేశ వ్యాప్తంగా జరుపడమునుగూర్చి ఆ సందర్భంలో తపాలా బిళ్ళ ముద్రించడమును గూర్చి చెప్పి ఆంధ్ర అకాడమీ శ్రద్ధతో పనిచేయవలెనని విన్నవించారు, రామానుజరావుగారు అకాడమీ తలపెట్టిన కార్యక్రమమును వివరించారు. తేనిటి విందుతో గోష్ఠి ముగిసింది.

మేలు జాతి పశువుల ఎంపిక

సాగులోకిరాని ప్రభుత్వ భూముల కేటాయింపు

హైద్రాబాద్, మార్చి 12

ప్రభుత్వము రాష్ట్రములో సాగులోకిరాని భూములను హరిజనులకు మంజూరుచేసే విషయము చర్చించుటకు ప్రస్తుత శాసనసభ సమావేశంలో రెండు గంటలు ప్రత్యేకించగలనని సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిన్న అసెంబ్లీలో చెల్లడించారు. సభలో స్పీకర్ ప్రకటన చేయుటకు ముందు శ్రీనంబూరి శ్రీనివాసరావు కాం) మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతములో ప్రభుత్వము భూములను పంపకము చేయటములో భూమిలేని పేదలకు హరిజనులకన్నాముందు ప్రాధాన్యమివ్వబడుతున్నదని, దానికి కారణముగా మదరాసు ప్రభుత్వము జారీ చేసిన ఆర్డరు అమలులో వుండటమేనని తెలంగాణాలోని హరిజనులకు కూడ వర్తింపచేయ బడుచున్నదని ఇది హరిజన శాసన సభ్యులకు సంబంధించిందన్నారు.

ఈ సమస్యను గురించి ప్రత్యేకించి చర్చించవలసిన అవసరము లేదనిని, డిమాండ్ల చర్చ సమయములో దీనిని ప్రస్తావించవచ్చునని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన మండలిలో చెల్లడించారు.

అఖిల భారత పశు కుక్కుట ప్రదర్శనంలో ముఖ్యమంత్రిచే బహుమతి ప్రదానం

హైద్రాబాద్, మార్చి 12

హైద్రాబాదులో నిర్వహించబడ్డ అఖిలభారత పశు, కోళ్ళ ప్రదర్శనంలో ఉంచబడ్డ "నందికేశవి" అనేవృషభానికి (ఎద్దు) మొదటి బహుమానం లభించింది. ఈ వృషభం ఒంగోలు జాతికి చెందినది. 7 ఏండ్ల వయస్సు కలిగి వున్నది. దీని యజమాని ఒంగోలు తాలూకాకు చెందిన శ్రీ పోలవరపు హనుమయ్య. తన పెంపుడు పశువుకు లభించిన రు. 8 వందలు బహుమతి, భరతపూర్, హైద్రాబాద్, లిన్లిత్‌గో ఛాలెంజి కప్పులు ఆయన అందుకొన్నారు.

న్యూఢిల్లీలో గత సంవత్సరంలో జరిగిన పశు ప్రదర్శనంలోకూడ యీ వృషభం యీ మాదిరి సత్కారాన్నే పొందింది శ్రీ హనుమయ్య దాదాపు 8 ఒంగోలు జాతి పశువులను కలిగివున్న వ్యక్తి. గత 4 ఏండ్లలో "నందికేశవి" అనేక పశు ప్రదర్శనాలలో యిలాంటి మెప్పులనే అందుకొన్నది దీని బరువు 1650 పౌన్లు. ఇది ఉత్తమ పశువుగా ప్రదర్శనంలో గుర్తించబడింది.

ముర్రా జాతికి చెందిన బర్రె (గేదె) ఒకటి ఆడ పశువులలో మేలైనదిగా యీ ప్రదర్శనంలో పేర్కొన బడింది. దీని వయస్సు 5 యేండ్ల 8 మాసాలు. దీని యజమాని ఢిల్లీ ప్రాంతాలకు చెందిన ఒక రైతు ఆయన పేరు శ్రీ షేర్ సింగ్. దీనికి బ్లాక్ బ్యూటీ అనే బిరుదుకూడా వున్నది. ఈ గేదెకు కూడ మొదటి నగదు బహుమతి, ఛాలెంజి కప్పులు ప్రదర్శనలో లభించాయి.

ఇది రోజుకు 38 పౌన్లు 4 ఔన్సుల పాలు యిస్తుంది. కర్నూల్‌లోని జాతీయ పశు సంవర్ధక క్షేత్రానికి చెందిన తర్పకార్ పశుజాతికి చెందిన 11 యేండ్ల వయస్సు కలిగిన గోవుకు (ఆవు) ప్రథమశ్రేణి లభించింది.

పింజ్రాపోల్ గోశాలకు చెందిన నాలుగేండ్ల గిర్ జాతి ఆవును మంచి పశువుక్రింద గుర్తించటం జరిగింది.

హరియాణ జాతికి చెందిన 4 సంవత్సరాల వయస్సుగల ఎద్దు యే పనికైనా ఉపయోగపడేదిగా నిర్ణయించబడింది తర్వాత వివిధ జాతులకు చెందిన 16 మేటి పశువులకు ఛాంపియన్ కప్పులు యివ్వబడ్డాయి

కోళ్ళ ప్రదర్శనంలో పుంచబడ్డ కోళ్ళలో ఎర్రజాతికి చెందిన పుంజుకు మొదటి బహుమతి రూ. 75 లు నగదు, రాష్ట్రపతి వెండిప్లాక్ లభించింది. దీని యజమాని అజీజ్‌కు చెందిన రోస్సారియో తెల్లజాతి పెట్టకు మొదటి నగదు బహుమతి రూ. 50 లు, నాభా ఛాలెంజి కప్పు లభించాయి. దీని యజమాని హైద్రాబాదుకు చెందిన వి. ఎఫ్. దిన్‌షా. ఈ పెట్ట యజమాని దేశంలో కోళ్ళను పెంచుతున్న కొద్ది మందిలో ఒకరు. ఆయన పెంపకంలోవున్న పశువులు అఖిలభారత, ప్రాంతీయ కోళ్ళ ప్రదర్శనల్లో తరచూ యీమాదిరి గౌరవాన్ని పొందుతూనే వున్నవి.

నేడు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య యీ సదస్సుగా బహుమతులు పంచిపెట్టారు. పశు సంపత్తిని, పశువుల మేలుజాతులను అభివృద్ధిపరచాల్సినికి పిలేర్పడుతుంది. తెలంగాణాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు ముట్టచెప్పిన పెన్షను మొత్తాలను తిరిగి రాబట్టుకొనే అంశం మంత్రివర్గ పరిశీలనలో వున్నదని ఆయన చెప్పారు.

తర్వాత శాసనమండలి సమావేశం యీ నెల 21 వ తేదీకి వాయిదా పడింది.

తెలంగాణాలో కౌల్దారీచట్టవ్యతిరేకంగా జరిగిన భూముల మార్పిడి చెల్లదు

శాసన మండలిలో ఉపముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాదు, మార్చి 12

1950వ సంవత్సరపు హైద్రాబాదు వ్యవసాయ భూముల కౌల్దారీ చట్టంలో పేర్కొన్న అంశములకు విరుద్ధంగా భూముల పట్టాల మార్పిడి చెల్లనేరదంటూ నిన్న శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి శ్రీ కె రఘోత్తం రెడ్డి ప్రశ్నకు జవాబు చెప్పారు. భూముల పట్టాల మార్పిడిలో కొన్ని అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు వచ్చినందు వల్ల ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులలో అలా మార్పు చేయబడిన పట్టాలు చెల్లనేరవని, వాటిని గుర్తించటం జరగదని పేర్కొనబడిందన్నారు.

సికింద్రాబాదు జిల్లాను ప్రత్యేక రైల్వే మండలం

సికింద్రాబాదు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే జోన్ ను యేర్పాటు చేయుటకు కేంద్ర ప్రభుత్వం సమ్మతించలేదని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శ్రీ మెనపటి పురుషోత్తం ప్రశ్నకు సమాధానం చెప్పారు. అయినప్పటికీ యీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, కేంద్రానికి కొత్తజోన్‌కు వుండవలసిన సరిహద్దులు గురించి కొన్ని సలహాలు యిచ్చిందని ఆయన చెప్పారు

చిన్న రైలు మార్గపు కొత్తజోన్ సరిహద్దు బెజవాడ వరకు పొడిగిస్తూ పెద్ద రైలు మార్గం హద్దు మద్రాసు వరకు పెంచవలసిందని పడమరదిక్కున వాడి వరకు ఉత్తర దిక్కున వాల్తాలేక బల్లార్షా వరకు ఈశాన్యపు సరిహద్దుగా విశాఖపట్నం వరకు విస్తృతంచేయవలసిందని ప్రభుత్వం కోరినట్లు ఆయన తెలియచేశారు

రాయలసీమలో వ్యవసాయ కళాశాల

రాయలసీమలో వ్యవసాయ కళాశాల నొకదానిని యేర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామ్‌చంద్రారెడ్డి, శ్రీ ఈశ్వరరెడ్డి అడిగినప్రశ్నకు సమాధానం చెప్పారు.

వ్యవసాయ కళాశాల యేర్పాటు చేసే విషయంలో స్థల నిర్ణయంచేయడానికి ప్రభుత్వంచే నియమించబడిన సంఘంలో, వ్యవసాయ శాఖ డైరెక్టరు పశువవాల విభాగపు చీఫ్ యింజనీర్, తిరుమల తిరుపతి దేవస్థానములు వేంకటేశ్వర విశ్వ విద్యాలయములకు చెందిన ప్రతినిధులు సభ్యులుగా వున్నారని ఆయన వివరించారు.

నిజాం సాగర్ ప్రాజెక్టుమరమ్మతులు

3వ ప్రణాళికలో రు. 120 లక్షలు కేటాయించనున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడి

హైద్రాబాద్, మార్చి 12

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో నిజాంసాగర్ ప్రాజెక్టుకు రు. 120 లక్షల ఖర్చుతో మరమ్మతులు చేయబడతాయని, ప్రాజెక్టుకు సంబంధించిన యితర అభివృద్ధి కార్యక్రమాలకు రు. 8.5 లక్షలు అదనముగా కేటాయించబడతాయని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన మండలిలో చెల్లడించారు.

ఉభయ సభలలో యికముందు ఏడు కాలంలో బడ్జెటును ఆందజేయాలన్న సూచనను పరిశీలించడానికి ఆర్థిక మంత్రి ఆమోదాన్ని తెలిపారు.

మండలిలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో 43 మంది సభ్యులు పాల్గొన్నారు. విధాన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ నిమిత్తం రూ. 23 కోట్లు వెచ్చించి నిళ్ళయిస్తూ తొలి దశలో ఖర్చుకు రూ. 7 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని ఆర్థిక మంత్రి వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థాన కవి పదవి వుంచాలన్న సలహాను ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన అన్నారు

పోలియో వ్యాధి (శిశు పక్షవాతం) నిరోధక చర్యలు తీసుకొనుటకు రాష్ట్ర పౌర ఆరోగ్య శాఖాధికారితో కూడిన ఒక అధికార్ల జట్టును విజయవాడకు పంపటం జరిగిందని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు. విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులకు సదుపాయాలు కల్పించటంలో ప్రభుత్వం శ్రద్ధతీసుకొనుట లేదనటం తప్పని. విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు స్పష్టంగా చెప్పారు.

ఉపాధ్యాయ వృత్తికి సంబంధించిన వేతన నిర్ణయ సంఘం సూచించిన జీతాల స్కేళ్లు అమలుపర్చాలంటే ప్రభుత్వం ఖర్చులభారం మోదుర్కొనవలసి వస్తుంది కనుక విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ కళాశాలలకు కూడ గ్రాంట్ల రూపంలో విరాళాలు యివ్వడానికి ముందుకువస్తేనే ప్రభుత్వం అధ్యాపకుల వేతన నిర్ణయ సంఘ సూచనలను అంగీకరించడానికి వీలవుతుంది. తెలంగాణాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు ముట్టచెప్పిన పెన్షను మొత్తాలను తిరిగి రాబట్టుకొనే అంశం మంత్రివర్గ పరిశీలనలో వున్నదని ఆయన చెప్పారు.

తర్వాత శాసనమండలి సమావేశం యీ నెల 21 వ తేదీకి వాయిదా పడింది.

భద్రతా సంఘ తీర్మానం రద్దు కావాలట

కాంగో సమస్యల్ని తామే పరిష్కరించుకున్నట్లు లుంబా వ్యతిరేక నాయకుల సమావేశ తీర్మానం

టనానారివే, మార్చి 12

కాంగోపై ఫిబ్రవరి 21 న భద్రతాసంఘం కావించిన తీర్మానాన్ని రద్దు పరచాలంటిగా అఖిల కాంగో రెండు టేబుల్ సమావేశంలో నేడు ఐక్యరాజ్య సమితిని కోరుతూ తీర్మానించబడింది

ఈవేళ 8 గంటలపాటు అనిశ్చితంగా చర్చలు జరిపి తీర్మానంచేసిన అనంతరం ఇక్కడ జరుగుతున్న లుంబా వ్యతిరేక నాయకుల కాంగో సమావేశం ముగిసింది. ఎలిజబెత్‌విల్‌లో మరో రౌండ్ టేబుల్ సమావేశం జరిగేముందుగా కాంగో ఐదు రాష్ట్రాల నాయకులూ ఒకసారి సమావేశమవుతారట.

కాంగో రాష్ట్రాల నాన్‌ఫెడరేషన్ నిర్మాణానికి నిర్ణయింపబడి, ఆ సమాఖ్య అధ్యక్షుడు కాసవుబూను ప్రకటిస్తూ నేడు మరో తీర్మానము చేశారు. కాసవుబూ అధ్యక్షుడుగా, సమాఖ్యలోని రాష్ట్రాల అధ్యక్షులు సభ్యులుగా ఒక స్టేట్ కౌన్సిల్ ఏర్పాటవుతుందట.

"మా సమస్యల్ని మేం పరిష్కరించుకున్నాం. ఇక పాశ్చాత్య, ప్రాచ్య రాజ్యాలు మా విషయాలు మాకు వదిలివేయాలి" అని పాంబే," అంతా ముగిసింది, చివరకుక్లిష్ట విషయాలను అన్నిటిని పరిష్కరించుకున్నాం" అని అల్బర్టు కలోంజీలు నేటి సమావేశ అనంతరం ప్రకటించారు.

FOR FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

కొత్తరంగులు సిల్కు, మరియు చేనేత చీరలకు
నీలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

రవీంద్ర శతతమ వార్షికోత్సవ సన్నాహాలు

ఆంధ్ర దేశము నాలుగు మూలలా రవీంద్ర శతతమవార్షికోత్సవముజయప్రదంగా జరుగ గలందులకు తగిన సన్నాహం జరుగుతోంది. విశ్వకవి జన్మదినమైన మే 7 వ తేదీన ప్రారంభించి, రాజధానీ నగరంలో గొప్ప పెట్టిన ఉత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాన్ని అనుసరించి తెలుగు వారు అన్ని ప్రదేశాలలోనూ ఆయా స్థానిక సంస్థలు యథాశక్తిని విశ్వకవి జ్ఞాపకార్థము సభలూ నాటకాలూ ఊరేగింపులూ యేర్పాటు చేస్తాయని తెలుస్తోంది. ఈసందర్భంలో ఆంధ్ర దేశములో కొన్నికొన్ని ప్రాంతాల లో పర్యటించివచ్చినరవీంద్ర శతతమ వార్షికోత్సవముల స్పెషల్ ఆఫీసరు శ్రీ అచంట జానకిరామ్ తాముకల్సుకున్న ప్రతి సాహిత్య సంస్థవారూ, ప్రతి నాటక బృందమువారూ, కళాశాల అధ్యాపకులూ విద్యార్థులూ ఈ ఉత్సవాల విషయంలో మిక్కిలి ఉత్సాహముతో ఉన్నారని తెలియజేస్తున్నారు. శ్రీ జానకిరామ్ ఇటీవల వెళ్ళివచ్చిన స్థలాలలో జరిగిన సభలను గురించి కొన్ని వివరాలు తెలియవస్తున్నవి.

మదనపల్లె

మదనపల్లె బిసెంటుథియోసాఫికల్ కళాశాల ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన జరిగిన సభలో అధ్యక్షత వహిస్తూ శ్రీ ఊటుకూరి ఆంజనేయ శర్మ రవీంద్రుని బహుముఖ ప్రతిభను వివరించి రవీంద్ర శతతమ వార్షికోత్సవముల అవశ్యకతను గురించి విశద పరిచారు. సభా కార్యక్రమములో పాల్గొన్న శ్రీ అచంట జానకిరామ్ తెలుగువారు "రవీంద్రుడు మన రవీంద్రుడు" అని చెప్పుకోగలిగినంతగా రవీంద్రప్రభావము మనపైన ఎంతగా ప్రసరించిందదో నిరూపించారు. ఈసందర్భంలో, తాము రచించిన నవభావ కుసుమాలలో కొన్నిటిని చదివి అందలి భావనాబళిమూ, పదముల రమ్యతా రూపకల్పనా కూడా రవీంద్ర సాహిత్యోపాసన వలన సమకూరినవే అని చెప్పారు. రవీంద్రుడు రచించిన గీతాంజలివంటి మహాకావ్యములలోని కొన్ని కొన్ని రసవత్తర ఘట్టాలకు తాము చేసిన తెలుగు రూపములను కూడా సభవారికి అభినందన పరవశులుగా చేశారు శ్రీ జానకిరామ్.

తిరుపతి

తిరుపతి శ్రీ వేంకటేశ్వరా విశ్వకళా పరిషత్తువారు ఏర్పరచిన ప్రత్యేక సమావేశంలో కళాశాలాధిపతులు రవీంద్ర శతతమ వార్షికోత్సవమును గురించి సమాలోచనలు సల్పారు. విశ్వకళా పరిషత్ తరఫున హైదరాబాద్‌లో రవీంద్రుని దీర్ఘ నాటికను తెలుగులో ప్రదర్శించడానికి ఏర్పాట్లు ప్రారంభమయినవి. వేసవి సెలవుల తరువాత యూనివర్సిటీ విద్యార్థుల బృందములలో తరచు రవీంద్రునిగురించిన గోష్ఠి కార్యక్రమాలు జరుపుతూ తద్వారా ఈ తరము వారికి రవీంద్రుని ఔన్నత్యము తేటతెల్లము చేయవలెనని సంకల్పించడమైనది. ఈ ప్రత్యేక సమావేశంలోపాల్గొంటూ శ్రీ అచంట జానకిరామ్ ఈ ఉత్సవాలు జయప్రదముగా జరగడానికి కావలసిన యేర్పాటులను గురించి కొన్ని సూచనలు చేశారు.

చిత్తూరు

చిత్తూరు రోటరీక్లబ్‌లో రవీంద్రుని సందేశమును గురించి ప్రత్యేక గోష్ఠి జరిగింది. ఈసభకుమదనపల్లెనుండి విచ్చేసినప్రసిద్ధన్యాయవాది, శ్రీ కృష్ణారావు రవీంద్రుడు తన గీతాంజలి ద్వారా లోకానికి అందించిన ఆధ్యాత్మిక దృష్టిని గురించి వివరించారు. శ్రీ అచంట జానకిరాం మాట్లాడుతూ భారత దేశానికి ప్రపంచంలో ఇప్పటి ఉన్నత స్థానము చేకూరేందుకు రవీంద్రుని అసమాన కృషి ఎంతగా తోడ్పడినదో వివరించారు. భారతీయులు తమ నిత్య జీవితములో రమ్యతను పాటిస్తూతమఆలోచనలు ఆచరణకూడ రమ్యాతిరమ్యంగా ఉండడానికి నిత్యమూ ప్రయత్నించాలి అనే దివ్య సందేశాన్ని అందించారు రవీంద్రులు అన్నారు శ్రీ జానకిరామ్. ఈవిశేష సమావేశమును పురస్కరించుకొని రోటరీక్లబ్బు కార్యదర్శి శ్రీ అయ్యగారి సూర్యనారాయణ మూర్తి ఒక అందమయిన రవీంద్ర చిత్రపటాన్ని సంస్థకు అందిస్తూ ఆ పటాన్ని ఆవిష్కరించి పుష్పమాలతో అలంకరించారు. చిత్తూరులోనూ పరిసర ప్రాంతాలలోనూ జనులలో రవీంద్ర సందేశానికి తగినంత వ్యాపకము ఇయ్యగలందులకు రోటరీ సభ్యులు అందరూ పూనుకున్నారు.

కడప

కడప ప్రభుత్వపు కళాశాల సంస్కృతి సంస్థ యాజమాన్యమున ఆహిరంగసభ జరిగింది. శ్రీ జానకిరామ్ రవీంద్రుడు విశ్వకవి గానూ మహామనీయ తత్వవేత్తగానూ గొప్ప పాండిత్యప్రకటనగానూ చేసిన మహా సాధనను గురించి వివరించారు. తరువాత జరిగిన కాలేజీ కమిటీ సభలో ఆగస్టు నెలలో కళాశాలలో జరుగగల రవీంద్ర శతతమ వార్షికోత్సవ కార్యక్రమాలను గురించి సమాలోచన జరిగింది. కడపలోని ఇతర ప్రభుత్వసంస్థలున్నూ ఈ విషయాన్ని గురించితగిన యేర్పాట్లుచేస్తున్నాయనితెలియవస్తున్నది.

ఒంగోలు

ఒంగోలులో జరిగిన రోటరీక్లబ్బు వారి విశేష సమావేశంలో మాట్లాడుతూ శ్రీ తల్లావఝుల కృతివాసకర్తలు రవీంద్రుని అత్యున్నత ఆధ్యాత్మికదృష్టిని గురించి విపులముగా చెప్పారు. విశ్వమానవ సౌభ్రాతృత్వము దెస రవీంద్రుడు చేసిన గొప్పకృషిని వర్ణించారు. వారితరువాత ప్రసంగిస్తూ శ్రీ అచంట జానకిరామ్ భారతీయుల రాజకీయ, సాంఘిక, నైతిక జీవితముపై ప్రసరించిన రవీంద్ర ప్రభావమును విశదపరుస్తూ మన ఇప్పటి అతిగాఢమయిన మాతృదేశాభిమానానికి రవీంద్రుని తొలి రచనలు ఎంతటి దోహదమిచ్చినవో చదివిచూపించారు. గీతాంజలి నుండి తదితర కావ్యములనుండి శ్రీ జానకిరామ్ తెలుగుజేసిన కొన్ని ఘట్టాలను చదవగా సభికులు మిక్కిలి చకితులయినారు. రవీంద్ర సాహిత్యము ఒక మౌకిక మహా సముద్రము. కాని ముత్యాల కోసము మరీ అగాధమయిన లోతులకు వెళ్ళనవసరము లేదు. మనము చేయముంచితే చాలుగు ప్పెడు ముత్యాలు దొరుకుతవి మనకందరకూను అంటూ శ్రీ జానకిరామ్ తమ ఉపన్యాసాన్ని ముగించినారు.

చీరాల

చీరాల వి. ఆర్. ఎస్. కళాశాల సాంవత్సరిక సమావేశము మిక్కిలి విజయప్రదంగా జరిగింది. పలువురు ఉపన్యాసకులు విద్యార్థుల బాధ్యతలను గురించి తెలియచెప్పారు. తరువాతకాలేజిప్రిన్సిపాల్ శ్రీఅంచట జానకి రామ్‌ను సభవారికి పరిచయం చేయగా, శ్రీ జానకిరామ్ రవీంద్ర సందేశాన్ని గురించి ఉపన్యసించారు. విద్యార్థులు ఇక కొద్ది రోజులలో పరీక్షలకు కూర్చుంటారనీ ఇందు వారు ఉత్తమ తరగతులలో ఉత్తీర్ణులయినా ఆ తరువాత జీవితమనే మరొక గొప్ప పరీక్ష ఉన్నదనీ ఆపరీక్షను ఎదుర్కొని ఉత్తమపౌరులుగా, పురుషశ్రేష్ఠులుగా విజయవంతులు కావడానికి రవీంద్రుని ఉపదేశాలు ఎంతగానో ఉపకరిస్తాయనీ శ్రీ జానకిరాం తమ ఉపన్యాసములో చక్కగా వ్యక్తపరిచారు. అంతకు ముందు జరిగిన కాలేజీ అధ్యాపకుల సమావేశంలో రాగల రవీంద్ర ఉత్సవాల విషయంలో చేయవలసిన ఏర్పాటులను గురించి నిర్ణయాలు జరిగినవి. కాలేజీ ప్రిన్సిపాలూ, అధ్యాపకులూ ఈ విషయంలో చాలా ఆసక్తి చూపుతున్నారు.

బాపట్ల

బాపట్ల హిందూ మండలి వారి యాజమాన్యాన రవీంద్ర శతతమ వార్షికోత్సవ సన్నాహము విషయమై విశేషసమావేశంజరిగింది. అధ్యక్షురాలు శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ,రవీంద్రుడు వసుధైక కుటుంబము అనే మహోన్నత ఆశయానికి యెంత దోహదమిచ్చాలో తెలియజేస్తూ రవీంద్రుని ద్వారా భారతదేశానికిలభించినఉన్నత స్థానమును గురించి చెప్పారు. తరువాత ప్రసంగిస్తూ శ్రీ అచంట జానకిరామ్ మన నిత్యజీవితములో మనలను అడుగడుగునా ఎదుర్కొనే ప్రతి సమస్యను తగు రీతిని పరిష్కరించడానికి కావలసిన అనుభవ సంపదా, జ్ఞాన సంపదా, ఆధ్యాత్మికదృష్టీ రవీంద్రుడు తన రచనల ద్వారా, తన జీవితము ద్వారా మిక్కిలి ఆదర్శవంతముగా మనకు అందిచ్చారనిచెప్పారు. ఇందుకు ఉదాహరణగా శ్రీజానకిరాం తాము చేసిన కొన్ని రవీంద్ర అనువాదాలను సభికులకు వినిపించారు.

ఆ రోజునసే బాపట్ల వ్యవసాయ కళాశాలలో యేర్పరచిన మహాసభలో ప్రసంగిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామారావు రవీంద్రుని మహోన్నత లక్ష్యాలు విద్యార్థి దశలో తమకు యెంతగా మార్గదర్శకమయినవీ వెల్లడించారు. ప్రిన్సిపాల్ ఆహ్వానమున సభలో పాల్గొంటూ శ్రీ అచంటజానకిరామ్ రవీంద్రుని సౌందర్యపిపాసను గురించీ, ఆధ్యాత్మిక సాధనను గురించీ చక్కగా వివరించారు. రవీంద్ర సాహిత్యము నుండి కొన్నికొన్ని రచనలున్నూ చదివి ప్రపంచ సాహిత్యమునకే ఆ రచనలు ఎంతగా అలంకారములుగా ఉన్నవో నిరూపించారు. తదుపరి ప్రిన్సిపాల్ నిర్దేశమున కాలేజీ అధ్యాపకులు రాగల ఉత్సవాలను గురించి చేయదగిన యేర్పాట్ల విషయమై ఆలోచనలుసలిపారు. ఒకకార్యక్రమమున్నూ నిర్ణయించారు.

తెనాలి

రవీంద్ర శతతమ వార్షికోత్సవమును గురించి ఆలోచించడానికి శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి గారియాజమాన్యాన తెనాలి పురజనుల సమావేశము జరిగింది. ఈ సభకు ప్రత్యేకముగా ఆహ్వానింపబడిన శ్రీ అచంట జానకిరామ్ శతతమ వార్షికోత్సవ ఉద్దేశాలను గురించి, చేయదగిన కార్యకలాపమును గురించి వివరముగా చెప్పారు. వారు సూచించిన అంశాలను కార్యరూపంగా నెరవేర్చడానికి సమర్థులయిన ఒక కార్యవర్గసంఘము ఎన్నుకోవడము జరిగింది.

ఆ రోజుననే తెనాలి వి.ఆర్.ఎస్. కాలేజీ సంఘమువారు ఏర్పరచిన సభలో శ్రీ అచంట జానకిరాం రవీంద్ర లక్ష్యములను గురించి ఉపన్యసించారు. మానవ జన్మ సార్థకమయ్యే రీతిని, మనము మనసైన జన్మకుతులను సౌందర్యార్చనకూ మానవసేవకూ వినియోగించడం యెంత గొప్ప లక్ష్యమో రవీంద్రుడు తన మహోన్నత జీవితముద్వారా నిరూపించి మనకందరకూ మార్గదర్శకుడయ్యారని చెప్పారు శ్రీ జానకిరామ్.

విజయవాడ

ఫిబ్రవరి 28 వ తేదీన విజయవాడ ప్రభుత్వ కళాశాలలో జరిగిన విశేష సమావేశంలో రవీంద్రుని గురించి ఉపన్యసిస్తూ శ్రీ అచంట జానకిరామ్ తాము తమ జీవిత లక్ష్యములుగా పరిగణించే స్నేహ సంపదా, సౌందర్య సంపదా, మంచితనమూ, నిజాయితీ అనే నాలుగుఆశయాలూ, రవీంద్రుడు చూపిన ఆదర్శము ద్వారా తాము బట్టపరచుకున్నవే అని నిరూపిస్తూ ఈ నాలుగు లక్ష్యముల ద్వారా మానవులు అలవరచుకోగలసాధనలనుగురించి వివరించారు. కాలేజీ అధ్యాపకులు శ్రీ హిరణ్యయ్యగారున్నూ రవీంద్ర భావ ఔన్నత్యాన్ని గురించి చక్కగా ఉపన్యసించారు. రవీంద్ర శతతమ వార్షికోత్సవమును గురించి కళాశాలలో యేర్పాట్లు చురుకుగా సాగుతున్నవి.

న్యూయార్కులో కాఫీహౌసు థియేటర్లు

న్యూయార్క్ నగరంలోబొహీమియన్ ప్రాంతమయిన గ్రీన్విచ్ గ్రామం దిగువలో కొత్తగా ఒక సాంస్కృతిక ఉద్యమం తలెత్తుతోంది.

దాని ప్రధాన కార్యాలయాలు? స్థానిక కాఫీ హోటళ్ళే. అక్కడకు వచ్చే యాత్రికుల వినోదార్థం కొందరు కవులమనీ, తాత్వికుల (బీట్నిక్స్)మనీ చెప్పుకొంటూ ఎవరికీఅర్థంకానిపదాలు పద్యాలు కొన్ని వల్లించటం ఇంచుమించు ఇటీవలి వరకూ పరిపాటిగా ఉండేది.

ఆ పద్ధతి మార్చి హోటళ్ళకు వచ్చే వారికి కొత్త వినోదం చేకూర్చాలనే లక్ష్యంతో హోటళ్ళ యజమానులు జానపద సంగీతం, చేంబర్ సంగీతం జాజ్ మూకీ చలనచిత్రాలు ప్రదర్శింపసాగారు. ఇప్పటికీ ఇది జరుగుతూనే ఉన్నది.

అయితే కొన్ని నెలలుగా ఆ కాఫీ హోటళ్ళలో ఒక కొత్త కార్యక్రమం ప్రారంభించారు. ఏమిటి? రంగస్థల నాటక ప్రదర్శనలు. కాఫీ,స్వాండ్విచ్‌కేకులు మొదలయిన వాటితోపాటు సంగీత రూపకాలు, నాటకాలను కూడ చూపుతున్నారు. ఈ వారమే మరి రెండు హోటళ్ళవారు ఇవి ప్రారంభించారు.

గత వసంత కాలంలో 26 యేళ్ళ డేవిడ్ గార్డెన్ అన్ని హంగులతో చక్కని హోటలుపెట్టి దానిలో యువ నటీనటులతో ఏకాంకికలు, సంగీత రూపకాలు వగయిరా ప్రదర్శింప మొదలు పెటటంతో ఈ కొత్త ఆచారము ప్రారంభమయింది.

ఈనూతన కార్యక్రమం సంగతి ఆనోట ఆనోట నలుగురికీ తెలిసిపోయింది గార్డెన్ కాఫీహౌస్, ఎప్పుడూ కిటకిటలాడుతూ ఉండేది. బ్రాడ్వేలో నాటకాలు ప్రదర్శించే వారు యిక్కడకు వచ్చి నాటకాలు రూపకాలు చూసి సమర్థులయిన నటీనటులనూ, రచయితలనూ ఎన్నికచేసి తీసుక వెళ్ళుటకు కూడా జరిగింది. తక్కిన హోటళ్ళ యజమానులు కూడా కాఫీ ఫలహారాలతో పాటు రకరకాల నాటకాలు కూడా ప్రజలకు చూపాలని దీక్షతో కృషి ప్రారంభించారు. ప్రస్తుతము గ్రీన్విచ్ గ్రామంలో 20 కాఫీహౌస్ థియేటర్లు పనిచేస్తున్నవి.

ఈ నాటకాలు ప్రాముఖ్యానికి వస్తున్నవని స్పష్టంగా గోచరిస్తున్నది. ఆ నాటకాలు ఇంకా బాగా రక్తికట్టక పోతున్నప్పటికీ, బ్రాడ్వేలో వేయని ఇతర నాటకస్థాయికి ఏమాత్రం తీసిపోకుండా రసవత్తరంగా ఉంటున్నవి.

బ్రాడ్వేలోకాక వేరేథియేటర్లలో ప్రదర్శింపబడే నాటకాలలో ప్రత్యేకత పోతున్నదంటే కొందరు అంగీకరించక పోవచ్చును. కాని కాఫీ హౌస్ థియేటర్‌లో ప్రదర్శించే నాటకాలు సంగీత రూపకాలలో చాలాభాగం నవ్యతతో విలసిల్లుతూ ఉంటవి అంటే ఒప్పుకు తీరవలసిందే. నూతన భావాలు ఉప్పొంగే యువజనులు దీక్షతో నిర్వహించే ఈ నాటకాలలో రసపుష్టి తప్పక కనిపిస్తుంటుంది.

యువ రచయితలు, నాటకకర్తలు, కవులు, గాయకులు, నటీనటులు తమ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించుకోవాలనే కుతూహలం కొద్దీ ముందంజ వేయటంతో కాఫీహోటల్ యజమానికి తాను ప్రదర్శించబోయే నాటకలు మొదలైన వాటికి కళాకారులు లేరన్న బాధలేదు. ఈకార్యక్రమాలను తిలకించాలనే ఉత్సాహం ప్రజలలోను ఎక్కువగా ఉండటంచేత హోటళ్ళు ఎప్పుడూ క్రిక్కిరిసి ఉంటూ ఎంతో లాభసాటిగా ఉంటున్నవి. ప్రయోగాత్మక నాటకాలతో విజ్ఞానవంతులను కూడా ఆకర్షించాలనే హోటలు యజమానులకు కావలసినంత ప్రోత్సాహం చేకూరుతున్నది.

కేవలం నవ్యతే విజయానికి చారితీయక పోవచ్చునన్నమాట నిజమే. ఆ థియేటర్లలోని ప్రదర్శనలలోఎంతో వ్యత్యాసం ఉండవచ్చును. నిర్దుష్ట నాటక ప్రదర్శనలను అక్కడ హోటళ్ళలో చూడటం కూడా సాధ్యంకాక పోవచ్చు. అయితే సాయంత్రంపూట రెండు మూడు నాటకాలు చూచినప్పుడు నాటకకళా రసికులు నూతన నటీనటులను తప్పక చూడగలుగుతారు.

ఇలాంటి ఆనందంచేకూర్చే హోటళ్ళలో వాటికి మూలకారణమైన డేవిడ్ గార్డన్ తాలూకు "ఫేజ్-2" ముఖ్యమైనది, టి. యస్. ఇలియట్ శామ్యూల్ బెకెట్‌లాంటి వారిమీద వ్యంగ రచనలు కొన్ని ఆట్టే బాగుండక పోయినా జయప్రదంగా ఎన్నో నాటకాలను ప్రదర్శించిన ఘనత థియేటర్ సంపాదించికది. నిజానికి క్రిందటి వేసంగిలో ఆ థియేటర్‌లో ప్రదర్శితమయిన రూపక యీ సీజను మొత్తంలో ఉత్తమ వ్యంగ్య రచనగా పేర్గాంచింది.

న్యూయార్కులోని ఆ కాఫీహౌస్ థియేటర్లలో కొత్తతరహా వినోద కార్యక్రమం "ఇన్ స్టాంట్ థియేటర్" ప్రారంభమయిరిది. కార్యక్రమం జరుగుతున్నప్పుడు సృజనాత్మక శక్తిగల నలుగురు నటీనటులు ప్రేక్షకులను ఒక మాట లేదా ఒక ఉదంతం లేదా ఒక వస్తువు ఆధారముగా ఇతివృత్తాలను సూచించుమని అడుగుతారు. వాటికి వ్యంగ్యధోరణిలో విలవలు పలవలు అక్కడి కక్కడే ఆశుధారగా ఆ నలుగురు నటీనటులు అల్లి నాటక మాడతారు.సమయస్ఫూర్తి చాతుర్యములతో రూడిన ప్రదర్శనలు ప్రేక్షకులను కవ్వించి నవ్విస్తుంటవి.

ఇక గంభీరోదాత్త నాటకాలు మాటకొస్తే ఇటీవల కాఫీహోటళ్ళలో ప్రదర్శింపబడని ఏకాంక నాటికలలో ఎడ్వర్డు హెచ్. డెవన్ రచించిన "ది ఎంప్టీ హాండెడ్ పైపర్" అద్భుతంగా ఉంది. అనువర్తన భద్రతలకోసం మానవుడు పడే పాట్లను అందు సృష్టి ప్రధాన రూపాలంకారంతో బాగా చిత్రించారు. కాఫీహౌస్ థియేటర్‌లో ఈ యువకవే (35) రచించిన 'అవుట్ ఆఫ్ ది డెడ్‌లాండ్"అనే మరో నాటికను ప్రదర్శిస్తున్నారు. ఇందు ఇద్దరు వ్యక్తులు తమను మానసిక సంస్థకు పంపిన దెబ్బలకు తట్టుకునిపునరుజ్జీవితులవుతారు.

24 ఏళ్ళ నాటక రచయిత జాన్ మెన్ కెన్ నాటకం "రిడెయెల్లోసిజన్" ను మరోకాఫీహౌస్‌లో జయప్రదంగా ప్రదర్శిస్తున్నారు. ఈనెలలో యువ రచయితల నాటకాలు మరికొన్ని ప్రదర్శింప బడనున్నవి.

ఈ విధంగా రచయితలు, ప్రయోక్తలు, డైరెక్టర్లు, నటీనటులు వీరందరూ నూతనోత్సాహంతో తమకళను ప్రదర్శించాలనే కుతూహలంతో ఎంతో మంది ముందుకు వస్తున్నారు. వీరిలో చాల మందిమెరికల్లాంటివారున్నారు. వీరందరకూ ప్రయోగాలు చేసేటందుకూ, నూతన విషయాలు తెలుసుకొనేటందుకూ కాఫీహౌస్ థియేటర్లు ఆదర్శ కళాపీఠాలాగ వెలుగొందుతున్నవి.

బ్రాడ్వే నాటకాలపైఆకాఫీహౌస్ నాటకాల ప్రభావం ఎలాఉంటుందో ఇదమిత్థంగా ఇంకా చెప్పలేం. ఐతే వాటి రసపుష్టి అద్భుతంగా ఉంది. కాఫీ త్రాగుతూ నాటకంచూస్తూంటే ప్రేక్షకులకు నూతన ఉత్సాహాన్నీ, ఉత్తేజాన్నీ కలిగిస్తుందన్న సంగతిబాగా విశదమవుతున్నది. వారి కదొక నవ నవోజ్వల నాటక రంగం,

—లిండా కెంట్



జనగామలో నిర్మించబడిన వైశ్య విద్యార్థి వసతిగృహం. నిన్న దీనికి శ్రీ ఆకుల వెంకటయ్యశ్రేష్ఠి రాష్ట్ర ఆర్యవైశ్య ఐదవ మహాసభ సందర్భంగా ప్రారంభోత్సవం చేశారు.

ఆర్.కె. నారాయణ్ నవల

అమెరికా పత్రికల ప్రశంసలు

న్యూయార్కు. మార్చి 12

శ్రీ ఆర్.కె. నారాయణ్ యిటీవల రచించిన "ది మ్యాన్-ఈటర్ ఆఫ్ మాల్గుడి" అమెరికాలో ప్రచురింపబడింది.

అమెరికన్ పాఠకులపై అయన నవలల ప్రభావం ఎలా ఉంటుందో రెండు ప్రముఖ దిన పత్రికలు సమీక్షించినవి.

నూయార్కు టైమ్సు. హెరాల్డు ట్రిబ్యూన్ పత్రికలు వాటి పుస్తక సమీక్ష శీర్షికలలో శ్రీ నారాయణ్ నవలను సమీక్షించటంతోపాటు వాటి వారసంచికల సారస్వతానుబంధాలలో కూడ అమెరికాలో ఆయన నవలలు రోజు రోజుకూ ఎలాపాఠకులను ఆకర్షిస్తున్నదీ వర్ణించారు.

శ్రీ ఆర్.కె. నారాయణ్ రచనలలోని సౌమ్యత, చమత్కృతి,ప్రాముఖ్యతలను అమెరికన్‌లు అర్థం, అవగాహన చేసుకోవడానికి 25 సంవత్సరాలు పట్టిం"దని టైమ్స్‌పత్రికలో సమీక్షచేసిన డొనల్డ్ బార్ వ్రాశారు.

నారాయణ్ తొలి నవల "స్వామీ అండ్ ఫ్రెండ్స్" ఒక హిందూ పాఠశాల విద్యార్థికి సంబంధించిన ఘట్టాలతో కాలక్షేపానికి అనువుగా ఉంటుంది. యువ రచయితలు ప్రపంచంలో వ్యాపిస్తున్న చెడుకు కారణం అన్వేషిస్తుంటారనేభావన వ్యాపించిన 1933 నుంచి నారాయణ్ నవల అనేకమంది అమెరికన్‌ల దృష్టిలో పడకుండా పోతున్నది.

యువ భారతీయ రచయిత నారాయణ్ కథలలోని నిర్దిష్టతను ఇంగ్లండులోని ప్రముఖ యువ రచయితలలో ఒకరయిన గ్రహాంగ్రీన్ గ్రహించి అయనకు ప్రోత్సాహాన్ని ఇస్తూ ఆయన కథలలోని లాలిత్యాన్ని సమీక్షకులు పఠితలు నెమ్మదిగాగ్రహించేట్టుచేశారు.

1953 వరకూ ఈకథలు అమెరికాలో ప్రచురించబడలేదు. ఆ రోజులలో మిషిగన్ స్టేట్ కాలేజి ప్రెస్ వాటిని పైకి తీసింది. విట్టి చివరకు 1958 లో వైకింగ్ ప్రెస్ నారాయణ్ రచనలు ప్రచురింపసాగింది. ఇప్పుడు అమెరికాలో ఆయన రచనలను సమీక్షించే వారూ, పఠించేవారూ ఉన్నారు. కాని అవుపస్తకాలను చూడని పఠితలుకూడా ఎంతోమంది లేకపోలేదు.

శ్రీ నారాయణ్ హాస్యం క్రియాప్రధాన మయినదని ఆయన వర్ణించినారు, అమాయకత్వం అవినీతిని కడిగివేస్తుంది. అమాంతంగా జ్ఞానోదయం కలిగి తప్పుడు వర్తనను మానివేస్తుంది. ఇదొక అసాధారణ సిద్ధాంతం.

నారాయణ్ సుఖాంత రచనలు ఉల్లాస పూరిత రూపకాలంకార రచన మాత్రమేకాదు. అదిమానవచరిత్రలో ఒక పూర్వకథ. అదొక గొప్ప లలిత కళ."

హెరాల్డు ట్రిబ్యూన్‌లో రోజన్ అర్నీర్ ఇలా వ్రాశారు:

ఐరోపాలో ఆర్.కె. నారాయణ్ వ్రాసిన కొత్తనవల సమకాలీన నవలలో ఒక గొప్పరచన. దానిని అనేకమంది ప్రశంసించారు. చెకోవ్‌తో, జాయిస్ కారితో నారాయణ్‌ను పోల్చారు.

"ది మ్యాన్-ఈటర్ ఆఫ్ మాల్గుడి" ఆయన రచించిన అత్యుత్తమ నవల. లేదా కనీసం దానిలో గొప్ప పనితనము చూపబడింది.

హాస్యరచన ఆయనకుసుళుసూత్రం. నారాయణ రచనల ద్వారా మాల్గుడీ అనే దక్షిణాది గ్రామం. అమెరికన్ రచయితలకు బాగా పరిచయమైంది.

తన పాత్రలను కళాచిత్యంతో పోషించగలరు.

నారాయణ్ నవలలు భారతీయ వాతావరణంతో కూడినవి గానూ, విశ్వమానవదృష్టితో కూడినవిగానూ, ఉంటవి. ది మ్యాన్-ఈటర్ ఆఫ్ మాల్గుడి ఆయన రచించిన గొప్పనవలలో ఒకటి. హృదయాన్ని హత్తుకునే సంఘటనలతో అది ఎంతో భాగుంటుంది. అయితే ఆయన నవలలను తొలిసారి చదవ నారంభించిన వారికి వారివిమర్శకొన్ని రచనలు కూడా చదవమని నా సలహా"

స్థానికాభివృద్ధి శాఖ డిమాండ్లపై అసెంబ్లీ చర్చ

హైదరాబాద్, మార్చి 12

స్థానిక పరిపాలన, సమాజాభివృద్ధి ప్రాజెక్టులు, జాతీయ విస్తృతి సర్వీస్ స్థానిక అభివృద్ధి పద్ధులక్రింద బడ్జెట్ డిమాండ్ల గ్రాంట్లపై నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో అసంపూర్ణ చర్చ జరిగింది.

చిన్న తరహా నీటి పారుదల వనరులను రెవిన్యూశాఖనుండి జిల్లా పరిషత్తులకు, పంచాయత్ సమితులకు మార్చాలని ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు ఆహ్వానించారు.

శ్రీ ఎస్. పి. చంగల్వరాయనాయుడు మాట్లాడుచు జిల్లా పరిషత్ పంచాయత్ సమితుల ఎగ్జిక్యూటివ్ అధికారులు ఎవరైతే ప్రణాళికా కార్యదర్శి, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలోనున్నారో వారుకొన్ని సందర్భాలందు పరిషత్తుల యొక్కయు, సమితుల యొక్కయు అభిప్రాయాలకు తగు గౌరవం చూపుటలేదని ఆరోపణ చేశారు. అధికారుల యీ ప్రవర్తన సంస్థల స్థానోద్దేశమునకే భంగకరమని ఆయన అన్నారు

పంచాయత్ ఎన్నికలందు ప్రభుత్వం జోక్యం కలిగించు కొనుచున్నదనీ శ్రీ ఉప్పుల్ మల్యూరు (కమ్యూ) ఆరోపించారు.

శ్రీ ఎం. సత్యనారాయణ రాజు (కాం) ఉపన్యసిస్తూ ఒక పంచాయత్ సమితిపై ప్రభుత్వం అధికారం చలాయించిన విషయాన్ని ప్రస్తావించి అధికార వికేంద్రీకరణ సిద్ధాంతమునకే యిది విరుద్ధమన్నారు.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు (కాం) ప్రసంగిస్తూ స్థానిక అభివృద్ధి పనులకు ప్రభుత్వ మిచ్చు భాగ విషయంలో వెనకబడిన ప్రాంతాలకు కన్సెసన్ యివ్వాలని కోరారు.

జిల్లా పరిషత్తులకు, పంచాయత్ సమితులకు అధికారములను ఒకే పర్యాయము యివ్వకూడదని, రానురాను వాటికి హెచ్చు అధికారాలను శ్రీ పి. ఎన్. అప్పారావు (కాం) సూచించారు.

పంచాయత్ సమితుల అధ్యక్షులకు హెచ్చు అధికారాలను కల్పించాలని శ్రీ జె రాంరెడ్డి (కాం, కోరారు.

"జాబులను త్రవ్వుటకు ప్రభుత్వ మిచ్చు సబ్సిడీలు పలుకుబడిగల గొప్ప వారికే లభిస్తున్నవి. వాటినుండి బీద రైతులకు అసలే లాభం లేదు." అని శ్రీమతి ఎ. కమలాదేవి (కమ్యూ) విమర్శించింది.

శ్రీ కె. కోటిరెడ్డి (కాం) మాట్లాడుచు పంచాయత్ ఎన్నికలందు రహస్యబ్యాలెట్ ఓటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టాలని కాంక్షించారు.

పంచాయత్ సమితులకు, జిల్లా పరిషత్తులకు యిండైరెక్టుగా జరుపు ఎన్నికలను కమ్యూనిస్టు సభ్యులు వ్యతిరేకిస్తూ అవి నేరుగా జరుపబడాలని కోరారు.

సోమవారం నాడు చర్చ తిరిగి కొనసాగించ బడుతుంది.

పురాతన వస్తుప్రదర్శన

న్యూయార్కులో ఏషియన్ కళాఖండాలు

న్యూయార్క్, మార్చి 12

ఇక్కడి మాడిసన్ స్క్వేర్ గార్డెనులో ఫిబ్రవరి 25 ముందలు మార్చి 5వ తేదీవరకు జరిగిన నేషనల్ ప్రాచీన వస్తు ప్రదర్శనలో ఆసియా ఖండానికి చెందిన కొన్ని కళాఖండాలను ప్రదర్శిస్తున్నారు.

ప్రపంచం నలు మూలలనుంచి 19వ శతాబ్దం చివరి భాగంనుంచి శిలాయుగానికి పూర్వం వరకు రకరకాల వస్తువులు 250 అందు ప్రదర్శించారు.

ఇండియా, తాయిలాండు, కొరియా, చైనా, జపాన్‌దేశాల నుంచి వర్తకులు కొందరు తమ సరుకులను పంపుతామంటున్నారని ప్రదర్శన డైరెక్టర్ చెప్పారు. పురాతన ఆఫ్రికన్ వస్తువులు, టర్కిష్, పర్షియన్ వస్తువులు, రోమన్ గ్రీకు కాలము నాటి వస్తువులు కూడా అందు ప్రదర్శింపబడుతున్నవని ఆయన అన్నారు.

ఐరోపా అమెరికాలలో 18వ శతాబ్దానికి చెందిన వస్తువులు మరో విభాగములో ప్రదర్శించారు.

న్యూఢిల్లీ అమెరికా రాయబార కార్యాలయ భవనానికి వాస్తు శిల్పకళా బహుమానం

న్యూయార్క్, మార్చి 12

అమెరికన్ ఆర్కిటెక్చర్ ఇన్‌స్టిట్యూట్ తనవార్షికబహుమాన సమ్మానానికి న్యూఢిల్లీలో ఇటీవల నిర్మించబడిన అమెరికా సమాచార కార్యాలయ భవనాన్ని ఎన్నిక చేసింది.

న్యూయార్కు నివాసి ఎడ్వర్డ్‌డ్యూరాన్ రూపొందించిన ఆ భవనాన్ని వాస్తు శిల్పకళా ప్రముఖులు ఎన్నుకున్నారు. వారు ఎన్నికచేసిన భవనాలలో యీ కిందట పేర్కొన్నవి కూడా ఉన్నవి. న్యూహార్మానీ (ఇండియానా) లో పైన్స్. రెహావల్ (ఇజాయిల్) లోని అణురియాక్టర్— ఈ రెండు భవనాలను న్యూయార్కుకు చెందిన ఫిలిప్ జాన్సన్ రూపొందించాడు. నార్తువెల్ (మిషిగన్) లోని సమ్మర్ హౌస్; డాలీసిటీ (కాలిఫోర్నియా) లోని ఫెర్నాండో రిపీరా ఎలిమెంటరీ స్కూల్. మేరియో జి. స్యాంపి రూపొందించిన నది. స్కిడ్ మోల్ ఓయింగ్స్, మెరిల్ సంస్థ రూపొందించిన న్యూయార్కులోని పెప్సీకోలా ప్రధాన కార్యాలయము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్స్ శాఖ
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) కార్యాలయం,
ఆంధ్రప్రదేశ్- హైదరాబాదు-

టెండర్ ప్రకటన

పని పేరు	అంచనా వ్యయం	కంట్రాక్టు వ్యయం	డిపాజిట్ చేయవలసిన మూలధనం
	రూపాయలలో		
1. హైదరాబాద్‌లోని మల్లేపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద 500 కె. వి. ఎ. ట్రాన్స్‌ఫార్మర్ సబ్ స్టేషన్ సప్లయి చేసి, స్థాపించుటకు.	65,810	53,400	1,335
2. హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి వద్ద 250 కె. వి. ఎ ట్రాన్స్‌ఫార్మర్ సబ్ స్టేషన్ సప్లయి చేసి, స్థాపించుటకు.	60,000	53,950	1 25
3. హైదరాబాద్‌లో మాజీ రెసిడెన్సీ ప్రాంతంలోని వైద్య కళాశాల భవనంవద్ద 250 కె. వి. ఎ. ట్రాన్స్ ఫార్మర్ సబ్ స్టేషన్ సప్లయి చేసి, స్థాపించుటకు.	65,000	62,150	1,554
4. రవీంద్ర భారతి జాతీయ కళా మందిరంలో 300 కె. వి. ఎ. ట్రాన్స్ ఫార్మర్ సబ్ స్టేషన్ సప్లయి చేసి, స్థాపించుటకు.	35,000	29,540	740

ఒక్కొక్క పనికి రు. 10-20 న. పైసలు (పది రూపాయల ఇరవై నయాపైసలు) మాత్రం "పి. డబ్ల్యు. రెమిటెన్సెస్. III ఎ. ఆర్. రిసీట్స్ ఆఫ్ అకౌంట్ ఆఫ్ పి. డబ్ల్యు. డి. ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్)-ఆంధ్ర ప్రదేశ్" అనే పద్దుకు ప్రభుత్వ ట్రెజరీలో జమకట్టి, ఆ చలానాను హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయంలో సమర్పించి టెండరు పెడ్యూళ్ళు, ఇతర కంట్రాక్టు పత్రములు పొందవచ్చు.

నీలువేసిన టెండర్లు ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం 3 గంటలకల్లా అందాలి. అదే రోజు క్రింద సంతకం చేసినవారు టెండర్లు తెరుస్తారు.

టెండర్ పెడ్యూళ్ళు ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అమ్మబడుతాయి.

(సం.) ఎం. ఎ. సత్తార్,
ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) ఆంధ్ర ప్రదేశ్.

టైర్ సిండికేట్ ఆఫ్ హైదరాబాదు మరియు సికింద్రాబాదు

దిగువ నుదాహరించిన నెంబర్లు తమ రిజిస్ట్రేషన్ కార్డులలో వుండే యెడల ఇంతవరకు సిండికేట్ నుండి టైర్లు సప్లయి పొంది యున్నట్టి ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు పబ్లిక్ గ్యారేజ్ రోడ్, హైదరాబాదు నందుగల మా కార్యాలయం వారికో సంప్రదించవచ్చును. వా హనము యొక్క ఇన్స్యూరెన్సు పాలసీ, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను టైర్లు తీసుకొనే సమయముక చూపించవలెను.

7.00-20 నెంబర్లు 4 నుండి 13
7.50-20 నెంబర్లు 547 నుండి 575
8.25-20 నెంబర్లు 512 నుండి 522
9.00-20 నెంబర్లు 62 నుండి 68

19-3-61 సాయంత్రం వరకు ఇచ్చుటకు తెరచియుంచబడును.

తా: ఎస్. వి. రంగారావు, జమున, రేలంగి, టి ఎల్ కాంతారావు, రాజనాల, ముక్కామల, సూర్యకళ, కన్నాంబ, మీనాకుమారి.

రాయల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30 ఆటలు: 6-00, 9-30 గం॥
Trupix) మరియు తెలంగాణా మంతటా.

నేటి రాత్రి నేటి రాత్రి
శ్రీ రామ మోహన్ ప్రొడక్షన్స్:
పచ్చని సంసారం
ప్రభాత్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 6-0, 9-30.
—డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణా పిక్చర్స్, సికింద్రాబాద్.
(Trupix)

4వ సంయుక్త వారము!
"THE SWORD & THE DRAGON"
అపూర్వ కలియుగ భీముడు
(సోవో స్కోప్- సోవో కలర్)
ప్రత్యేక ఆకర్షణ:
"A MILLION IN A BAG" (కార్టూన్)
అజంతా & దీపక్ మహల్
సికింద్రాబాద్ హైదరాబాద్
ఆటలు: 6-30, 9-30.
(Nima) —అన్నపూర్ణా విడుదల.

హాకీ

సికింద్రాబాదు, బేగంపేట పోలీసు మైదానములో జరుగుచున్న 26వ భారత జాతీయ హాకీ పోటీలలో భారత రైల్వేజట్టు అంతిమ పోటీకి చేరుకున్నది

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హైదరాబాదు, ఆంధ్రాజట్ల పోటీలో హైదరాబాదు, ఆంధ్ర జట్టును 4.0 గోలులతో ఓడించింది. ఆంధ్ర, హైదరాబాదు జట్లను విలీనం చేయకపోవడము దురదృష్టము. ఆంధ్ర జట్టులో ఆడవలసిన ముఖ్యమయిన ముగ్గురు ఆటగాళ్ళు మైసూరులో తంతి, తపాలాశాఖ పోటీలలో నిలిచి పోవడమువల్ల ఆంధ్ర జట్టు పష్టమయిన జట్టు కాలేక పోయింది. ఆంధ్ర జట్టు హైదరాబాదుకు గట్టి పోటీనే యిచ్చింది. ఆంధ్ర జట్టులో గోల్ కీపర్ గా వున్న 20సం వత్సరాల యువకుడు శ్రీ వెంకట స్వామి హైదరాబాదు వారి దాడులను అనేకము ఆపి నేర్పును ప్రదర్శించారు.

హైదరాబాదు మహారాష్ట్రను 2-1 గోలులతో ఓడించి పాదాంతిమకు చేరుకున్నది. హైదరాబాదు హాకీ చరిత్రలో యిది నూతన ఘట్టము. హైదరాబాదు జట్టు నాయకులు శ్రీ సత్యనారాయణ, మహారాష్ట్ర జట్టు దాడులను అనేకము ఆపివేశారు. ఆట ఏమాత్రము రక్తికట్టలేదనే చెప్పాలి. మొదటి పాదాంతిమపోటీలో భారత రైల్వేజట్టు మదరాసు జట్టును 2-0 గోలులతో ఓడించి అర్ధాంతిమకు చేరుకున్నది. మొదట "డ్రా"కాగా తిరిగి ఆడిన పోటీలో మైసూరు జట్టు మహాకోసల్‌ను 1-0 గోలులతో అతి కష్టం మీద ఓడించింది రెండవ పాదాంతిమ పోటీలో సైనిక దళాల జట్టు (నిరుటి విజేతలు) హైదరాబాదు జట్టును 6-1 గోలులతో సునాయాసముగా ఓడించింది. హైదరాబాదు జట్టు బాగానే ఆడిందిగాని, సైనిక దళాల జట్టు యుక్తులకు ఆగలేక పోయింది పంజాబ్, మైసూరు జట్టును 4 1గోలులతో ఓడించింది మైసూరు జట్టుగోల్ కీపర్ ఒలంపియన్ శ్రీ దేశముత్తుకు అగ్నిపరీక్ష అయింది. సునాయాసంగా ఆపగల్గిన బంతులనే ఆపలేకపోయారు. ఉత్తరప్రదేశ్ జట్టు బొంబాయిను 2-0 గోలులతో ఓడించింది. ఈ పోటీలో బొంబాయి జట్టుకు వచ్చిన సుమారు ఎనిమిది పెనాల్టీ కార్నర్లను ఉపయోగించుకొనలేక పోయింది ఉత్తర ప్రదేశ్ జట్టు కూడా అనుకున్నంత గొప్పగా ఆడలేదు. చివరి పాదాంతిమ పోటీలో పంజాబ్ జట్టు బెంగాల్ జట్టును 1-0 గోలులతో అతికష్టము మీద గెలిచింది.

అర్ధాంతిమ పోటీలలో భారత రైల్వే, ఉత్తరప్రదేశ్ మరియు పంజాబ్, సైనిక దళాల జట్లున్నూ పోటీ చేయవలసి వచ్చినవి.

మొదటి అర్ధాంతిమ పోటీలో భారత రైల్వేల జట్టు ఉత్తర ప్రదేశ్ జట్టును 1-0 గోలులతో ఓడించింది ఆట ప్రారంభమయిన మొదటి 15వ నిమిషములోనే రైల్వేజట్టు ఆటగాడు శ్రీ హమీద్ గోలు చేశారు. విరామ సమయానికి పూర్వమే ఉత్తర ప్రదేశ్ జట్టుకు కూడా రెండు, మూడు పర్యాయములు గోలులు చేయగల సమయాలు వచ్చినవి కాని,ఉపయోగించుకొనక లేక పోయారు. విరామానంతరము భారత కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి రెండు జట్ల ఆటగాళ్ళను పరిచయము చేశారు విరామానంతరంకూడా బంతి రెండు వైపులా త్వరత్వరగా పరుగిడి ప్రేక్షకులను ఉత్తేజము పరిచింది. భారత రైల్వే జట్టులో నలుగురు భారత ఆటగాళ్ళు కలరు. ఉత్తరప్రదేశ్ జట్టులో ఒక్కరే కలరు రెండవ భాగములో కూడా ఉత్తరప్రదేశ్ జట్టు గోలు చేయగల అవకాశాలను జారవిడుచుకున్నారు.

భారతజట్టును ఎన్నికచేసే సభ్యులు పోటీలు ప్రారంభమయినప్పటినుండి లేకపోవడము విచారించతగ్గ విషయం చివరి పోటీలు జరుగుసప్పటికి కూడా ఆటను తిలకించడానికి ఇద్దరుమాత్రమే వచ్చారు. పోటీలు అన్నింటికి క్రీడాంగణములో తగినంత మంది ప్రేక్షకులు కూడా లేరు.

టెన్నిస్

విజయనగరంలో ఫిబ్రవరి [illegible] ప్రారంభమయిన ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ పోటీలలో, సింగిల్స్ పోటీని భారత అగ్ర ఆటగాడు శ్రీ ఏ. జె. ఉదయకుమార్ (బొంబాయి) సాధించారు. శ్రీ బి. శేషాద్రిని ఓడించిన ప్రముఖ రైల్వే ఆటగాడు శ్రీ కె. గోపాలరావు, శ్రీఉదయకుమార్ చేతిలో సునాయాసంగా 1-6;3-6 సెట్లతో ఓడింప బడ్డారు. సింగిల్స్ అంతిమ పోటీలో శ్రీ ఉదయకుమార్, శ్రీ జి. పళని (తిరుచ్చి) ని 6-2;6-4;2-6;6-4 సెట్లతో ఓడించారు. పురుషుల అంతిమ డబుల్స్ పోటీలో శ్రీయుతులు జి పళని, బి. శేషాద్రిగారలు, శ్రీయుతులు ఉదయకుమార్, నరసింహారావు గార్లను 4-6;6-4;7-5;6-3 సెట్లతో ఓడించారు.

క్రికెట్

ఉదయపూర్ (రాజస్థాన్) లో ఈ నెల ఎనిమిదవ తేదిన ప్రారంభమయిన రంజీట్రోఫీక్రికెట్ అంతిమ పోటీలో బొంబాయి జట్టు, రాజస్థాన్ జట్టును రెండున్నర రోజులలోనే సునాయాసంగా ఓడించారు. వరుసగా రంజీట్రోఫీను బొంబాయి గెలవడం ఇది మూడవసారి. "రంజీట్రోఫీ" పోటీలు 1934వ సంవత్సరమున ప్రారంభమయినవి అప్పటి నుంచి ఇప్పటి వరకూ బొంబాయి జట్టు పదకొండుసార్లు విజయం గాంచింది. ఇదివారికి12వసారి. రెండు జట్లలోనూ టెస్టుపోటీఆటగాళ్ళకలరు "బొమ్మ - బొరుసు" బొంబాయికే లభించింది. రాజస్థాన్ జట్టుకు మొదట్లోనే బ్యాటింగ్ ఆరంభించడానికి అవకాశము ఇచ్చారు. శ్రీ రమాకాంత దేశాయ్ అద్భుతబౌలింగ్ వలన రాజస్థాన్ జట్టు 140 పరుగులు మాత్రమే చేసి అందరూ విరామ సమయానికే అవుటు కావడం సంభవించింది. వెంటనే బొంబాయి జట్టు బ్యాటింగ్ తీసుకొన్నారు. మొదటి రోజు ఆట ముగియుసరికి బొంబాయి జట్టు నాల్గు వికెట్ల నష్టానికి 159 పరుగులుచేసింది. రెండవ రోజు ఆట బొంబాయి వారి బ్యాటింగ్ తోనే ప్రారంభమయింది. ఆరోజు ఆటలో బొంబాయి జట్టు 343 పరుగులు చేసి అందరూ అవుటు అయ్యారు. బొంబాయి జట్టులో శ్రీ జి. యస్. గాలచంద్ 118 పరుగులు చేశారు. రాజస్థాన్ జట్టు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించారు ఆరోజు ఆటముగియు సరికి రాజస్థాన్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది మూడవ రోజు రాజస్థాన్ జట్టు మొత్తం 249 పరుగులు చేసి అందరూ అవుటు అయ్యారు. బొంబాయి రెండవ ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించి విరామానంతరము ఒక గంట ఆటలోమూడు వికెట్ల నష్టానికి 44 పరుగులుచేసి విరమించారు. రాజస్థాన్ జట్టును ఇన్నింగ్స్ ఓటమిగప్పింది

ఈ మధ్యనే హైదరాబాదు సాయం న్యాయ కళాశాల క్రికెట్ జట్టు విజయవాడ, గుంటూరు పట్టణములు పర్యటించి నాలుగు క్రికెట్ పోటీలు ఆడారు. ఆ జట్టులో శ్రీయుతులు జి సూర్యప్రకాశ్, వుడవల్లి వెంట్రావు, వి. రాజారామ్, పి విశ్వనాథ్ కె. రంగారెడ్డి. వి. కామేశ్వరరావు, యస్. రామచంద్రరావు, యాదగిరి, టి. మోహన్ లాల్, మస్తాన్ రావు, యమ్. సిద్దిక్, మరియు హరి పాల్గొన్నారు. మొదటి పోటీ విజయవాడ ఎలెవెన్ తో ఆడారు ఆ పోటీలో హైదరాబాదు జట్టు విజయంగాంచింది. విజయవాడ జట్టు 98 పరుగులు చేసి అందరూ అవుటుకాగా, హైదరాబాదు జట్టు నాల్గు వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసింది. హైదరాబాదు జట్టులో శ్రీ యమ్. సిద్దిక్ 52 పరుగులు చేసి అవుటు కాలేదు. రెండవ పోటీ "డ్రా" అయింది. హైదరాబాదు ఓటమి జరుగనున్న సమయంలో ఆంధ్ర ఆటగాడు శ్రీ వుండవల్లి వెంకటరావు మూడుగంటల సేపు బ్యాటింగ్‌లో అవుటుకాకుండా వుండుటచే ఆట జరుగు కాలము పూర్తి అయింది. మూడవ పోటీ గుంటూరులో గుంటూరు రిక్రియేషన్ క్లబ్‌తో ఆడగా ఆ పోటీ కూడా "డ్రా" అయింది. గుంటూరు జట్టు 132 పరుగులుచేసి అందరూ అవుటు అయ్యారు. హైద్రాబాదు జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది గుంటూరు మరియు తెనాలి కలిసి ఆడగా, హైదరాబాదు న్యాయ కళాశాల జట్టుకు ఓటమి సంభవించింది.

—(ఏకా)

వెండి, బంగారుధరలు

సముదాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంపేట్ బజారు.

ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్ మార్చి 11

బంగారం	142 75
అశోక్ నీపులు	148-00
సవరన్	91-50
వెండి 1కిలు.	249-00
డాలర్	2-47

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

మంగళవారం, మార్చి 14

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: 7 00 తె-వా, 7-15 విజయవాడ పలె.7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 రవిశంకర్: సితార్, 8-45 ప్రసార సమాప్తి.

11-00 ఉన్నతపాఠశాలలకు, 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 వి. హెచ్. సత్యనారాయణ, 1-15 హిందూస్థానీసంగీత గోష్ఠి,1-50 తె-వా, 2-00 వి. హెచ్. సత్యనారాయణ, 2 10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటక సప్తాహము కన్నడ నాటకం, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 నాటక సప్తాహము మోహినీ భస్మాసుర రచన: ఎమ్. పంచనదం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జయం మనదే రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

11-00 హైద్రాబాదుఎవలె, 11-30 ప్రసార సమాప్తి.

80.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 2-20 వీణాయుగళం: పి. విశ్వనాథం, వి. సరస్వతి, 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైద్రాబాదు ఎవలె, 9-15 నాదస్వరం, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 ఎమ్.ఎస్.గోపాలకృష్ణన్: వయొలిన్,7-45 సంగీత శిక్షణ, 8-00 అం వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

11-00 ఉన్నత పాఠశాలలకు, 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదునుండి రిలే) 1-00 పేంటం, 1-30 అన్నమాచార్య సంకీర్తనలు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వలె, 9-00 అం-వా, 9-15 పునశ్చరణ - సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9-30 రేడియో సంక్షిప్తశబ్దచిత్రం జయం మనదే (హైద్రాబాదు నుండి రిలే), 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

అమెరికాలో చిన్న మొత్తాల పెట్టుబడి ఉద్యమం

న్యూయార్కు, మార్చి 12

న్యూయార్కు స్టాక్ ఎక్స్ఛేంజి తాలూకు నెలవరి పెట్టుబడి పథకము క్రింద అమెరికన్లు 195 మిలియన్ డాలర్లు (92కోట్ల రూపాయలు) పెట్టుబడి పెట్టారు. దీనిని ప్రారంభించి 7వళ్ళు అయింది. 1960లో 9,59,578 వాటాలను ఈ పథకము క్రింద కొనుగోలు చేయటము జరిగింది. 1954 జనవరిలో ఈ పథకము ప్రారంభమైనప్పటినుంచి ఇంతవరకు 46,63,454 వాటాలను ఇట్లా ప్రజలు కొనటము జరిగింది. 40 లక్షల మంది అదివరకు ఏ విధమైన వ్యాపార పెట్టుబడి పెట్టి ఎరుగని వ్యక్తులు ఈ కొత్త పథకము ఫలితముగా పెట్టుబడి పెట్టారని న్యూయార్కు ఎక్స్ఛేంజి ప్రకటించింది. చిన్న మొత్తాలన పెట్టి పెట్టే సౌకర్యము ఇందుకు కలుగుతుంది. ఈనెలవరి పెట్టుబడి పథకము చూచిన మీదట ఆస్ట్రేలియావంటి ఇతర దేశాలు దీన్ని అనుకరించినవి. ఆస్ట్రేలియాలో ఈపద్ధతిలో రెండు పథకాలు ప్రారంభించారు. జపానులో ఇటువంటి పథకము అమలు జరుపుతున్నారు. ఇంకా చాల దేశాలు దీనిని పరిశీలిస్తున్నవి.

గుండె ఆపరేషన్లవల్ల మరణాల తగ్గుదల

మిషిగన్ యూనివర్సిటీ నిపుణుల చాకచక్యం

న్యూయార్క్, మార్చి 12

"పుట్టుకతోనే వచ్చే గుండె జబ్బులకు" అన్ ఆర్బర్ (మిషిగన్)లోని మిషిగన్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌లో జరిగే ఓపెన్‌హార్టు ఆపరేషన్ల- అంటే గుండెకు చేసే శస్త్రచికిత్సవల్ల మృత్యువువాత బడేరోగుల సంఖ్య 1.4 శాతానికి తగ్గిందని ఇటీవలి స్టేట్ మెడికల్ సొసైటీ జర్నల్‌లో తెలియజేశారు.

గుండెకు డాక్టర్ శస్త్రచికిత్స చేస్తున్న సమయంలో రోగి రక్తం లోనికి ప్రాణవాయువును పంపేటందుకు హృదయ కోశం- ఊపిరితిత్తుల పనుల చేసే సాధనాన్ని వినియోగించే క్లిష్ట విధానాన్ని ఓపెన్ హార్టు ఆపరేషనులో ఉపయోగిస్తారు జంతువులపై విస్తృత ప్రయోగాలు జరిగిన పిమ్మట ఆరేళ్ళనాడు మానవులకు కూడా తొలి గిరిగా ఈ శస్త్రచికిత్స చేశారు. అప్పటినుంచి మరణాల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం లెక్కించబడిన 1.4 శాతాన్ని పిత్తాశయ ఆపరేషనులో గల ప్రమాదంతో పోల్చవచ్చును.

మిషిగన్ యూనివర్సిటీ నిపుణులు నలుగురు సర్జరీ డిపార్టుమెంటుకు చెందిన డాక్టర్ హెర్బర్ట్ స్లోన్, జేమ్స్ మెకంజీ పెడియాట్రిక్సు డిపార్టుమెంటుకు చెందిన ఆరన్ స్టెర్న్, జోన్ సిగ్మన్ ఆ నివేదికను తయారుచేశారు. గత నాలుగేళ్ళలోనూ మిషిగన్ యూనివర్సిటీ మెడికల్ సెంటరులో జరిగిన 330 ఓపెన్‌హార్టు ఆపరేషన్ల ఫలితాలను అందు క్లుప్తీకరించారు.

పిల్లలకు పుట్టుకతోనే వచ్చే గుండె జబ్బులను వారు బడికి వెళ్ళకపూర్వమే నయం చేయాలని ఆ నిపుణులు అన్నారు. ప్రాణ హాని లేదనుకుంటే వారికి 3,5 ఏళ్ళ మధ్య ఆపరేషను చేయవచ్చుననీ, ఇంకా ముందుగానే జాగ్రత్త పడటం మంచిదనీ వారు సిఫార్సు చేశారు. పిల్లలు రెండేళ్ళకు పైబడిన వారయితే పెద్ద ఆపరేషన్లవల్ల కలిగే అపాయం చాల తక్కువగా ఉంటుంది.

ఆ ఓపెన్‌హార్టు ఆపరేషనులో డాక్టర్లు, నర్సులు, నిపుణులు సుమారు 3 మంది పనిచేస్తారు రక్త ప్రవాహాన్ని పంప్-ఆక్సిజనేటర్ సాధనంతో కలిపి గుండె, ఊపిరితిత్తులపని దాని చేత చేయించేందుకు చాల ఏర్పాట్లు చేయవలసి ఉంటుంది. ఆపరేషన్ జరుగుతున్నప్పుడు డాక్టర్లకు రోగి స్థితిగతులను అనేక యంత్రాలు తెలుపుతుంటవి. వీటిలో రక్తపు పోటు హృదయ స్పందనం, మేధస్సు తరంగాల (ఇకెజి, ఇఇజి) ఎలక్ట్రానిక్ కొలతలు, శరీర ఉష్ణోగ్రత. రక్తంలో ప్రాణవాయువు పరిమాణం, నష్టమైపోతున్న రక్తం దానిని తిరిగి నింపే పరిమాణం తెలిపే యంత్రాలుకూడ ఉన్నవి.

పోలీసు నిర్బంధంలో ఆత్మహత్యాప్రయత్నం

జహీరాబాద్, మార్చి 12

పోలీసు నిర్బంధంలో వున్న ఒకడు ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించగా దానిని డ్యూటీలో వున్న ఒక పోలీసు ఉద్యోగి కనిపెట్టి నిరోధించటము తటస్థించింది.

ఆ ఆత్మహత్యకు పాల్పడ్డవాడు ఇక్కడ రైల్వేస్టేషన్‌లో ఒక ప్రయాణికుని జేబు కొడుతుండగా పట్టుబడ్డాడు. కేసు దర్యాప్తు వగైరాలు జరుపుటకు పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళిన మీదట కట్టుకున్న దుస్తులకు నిప్పు అంటించుకొని ప్రాణం తీసుకోడానికి తయారుకాగా దీనిని పసిగట్టిన పోలీసు ఉద్యోగి వెంటనే మంటలను ఆర్పి మంటలవల్ల యేర్పడ్డ గాయాలకు చికిత్సచేసే నిమిత్తము ఆస్పత్రికి పంపాడు.

ఈ అఘాయిత్యానికి పూనుకొన్న జేబుదొంగపై ఆత్మహత్య కేసుకూడ పోలీసు అధికారులు పెట్టినట్లు తెలుస్తున్నది.

రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

అనంతరామన్ నివేదిక

హైద్రాబాద్, మార్చి 12

ఆంధ్రప్రదేశ్ రోడ్డుట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌చే శ్రీ ఎస్. అనంతరామకృష్ణన్ అధ్యక్షతన నియమిచబడ్డ సంఘము అందచేసిన నివేదిక, దానిని గురించి కార్పొరేషన్ తెలిపిన అభిప్రాయాలు సభకు సమర్పించబడతాయని రాష్ట్ర రవాణాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు నిన్న అసెంబ్లీలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నకు జవాబు చెప్పారు.

శ్రీ అనంతరామకృష్ణన్ సంఘము అందచేసిన నివేదికను యీనెల 13వ రాష్ట్ర రోడ్‌ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ పరిశీలించి తన అభిప్రాయాలను వెల్లడిస్తుందని సంస్థ నిర్వహణలో అభివృద్ధిని సూచించే సలహాలు యివ్వడానికి యీ సంఘము నియమించబడిందని ఆయన వివరించారు.

సంపూర్ణ రామాయణం

పండిత భోళాశంకర నారాయణ భాగవతార్ చే హరికథా కాలక్షేప

హైద్రాబాదు, మార్చి 12

స్వస్తి శ్రీ శార్వరినామ సంవత్సర ఫాల్గుణ బ॥ 7కి సరియగు యీనెల 9 గురువారము రాత్రి 9 గంటల నుండి శ్రీమత్ సంపూర్ణరామాయణం హరికథా రూపంలో ఉస్మాన్‌గంజ్ చౌను ప్రక్కన డోలాగర్, నారాయణరావు యాజమాన్యమున వారి గృహము ఎదుట పండిత భోళాశంకర నారాయణ భాగవతార్ చే చెప్పబడుచున్నది.

ఇంకను యీ కార్యక్రమం 29-3-61 వరకు సాగుతుంది హరికథాశ్రవణానికి వచ్చే శ్రోతలకు మంచి సదుపాయాలు చేయబడినవి.

(ఒ.వి)

ట్రేడ్ యూనియన్ నాయకుల రాజీనామా

కర్నూలు, మార్చి 12

కర్నూలు పట్టణ భారత ట్రేడ్ యూనియన్ సంఘ కోశాధికారి శ్రీ యస్. సి లక్ష్మయ్య, సహాయకార్యదర్శి శ్రీ ఆర్. యల్లప్ప తమ పదవులకు రాజీనామాను అధ్యక్షులకు అందజేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికలు

డి.సి.సి. నిర్ణయం

నిజామాబాద్, మార్చి 12

నిజామాబాద్ టౌన్ మున్సిపాల్టీ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరుగరాదని నిజామాబాద్ డి.సి.సి. కార్యవర్గం యిటీవలి ఎ.పి.సి.సి. తీర్మానం పరిశీలించి నిర్ణయించి.

డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కె. వి. గంగాధర్ మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనదలిచినవారు తమ ఏర్పాట్లు తాము చేసుకోవాలని తెలిపారు. సరైన అభ్యర్థుల్ని నిలిపేందుకై యీలోగా మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ ఎ. కిషన్‌దాస్ అధ్యక్షతన ఒ పౌర సంఘం ఏర్పడింది.

నిజామాబాదు పట్టణ కాంగ్రెస్ సంఘ కార్యవర్గం మార్చి 8వ శ్రీ రమేశ్‌చంద్ర అధ్యక్షతనసమావేశమై ఎన్నికలందు పార్టీ టికెట్ పై కాంగ్రెసు అభ్యర్థులు పోటీచేయుటకు అనుమతించవలసిందని ప్రదేశకాంగ్రెస్‌ను కోరుతూ ఒక తీర్మానము చేయబడిన విషయం పాఠకులకు విదితమే. తీర్మానమునకు సుముఖముగా ఓటుచేసిన 14 గురిలో యిపుడు 7 గురు డి.సి.సి. ఆదేశానుసారం పార్టీ ప్రమేయము లేకుండానే పోటీచేయగలమని నిర్ణయానికివచ్చారు. (మా. వి.)

ప్రకటన

విషయము: ఆంధ్రప్రదేశ్‌లో కాంపౌండర్లకు సప్లిమెంట్ పరీక్ష- మార్చి 1961

1961 మార్చిలో కాంపౌండర్ల యోగ్యతాపరీక్ష ఆంధ్రా మెడికల్ కాలేజి విశాఖపట్నం మరియు ఉస్మానియా మెడికల్ కాలేజి హైద్రాబాద్‌లలో 30-3-1961 గురువారము మరియు తరువాత రోజులలో జరుపబడునని ఇందుమూలమున తెలుపనైనది.

పట్టిక

రోజు తేది	పబ్లిక్టు	సమయం	కేంద్రం
గురువారం 30-3-61	వ్రాత మెటీరియా మెడికా	ఉదయం 10-0 నుండి 1-0 గం॥	ఆంధ్రా మెడికల్ కాలేజి సైన్సు బ్లాగ్ ఉస్మానియా మెడికల్ కాలేజి హైద్రాబాద్.

ప్రాక్టికల్స్ మరియు ఓరల్స్ పరీక్షల తేదీలు సమయములు, పరీక్షా సమయమున ఆయా కేంద్రములలో తెలుపబడును.

గమనిక:- [illegible] పాల్గొనుటకు చెందిన ఒక రైతు జరుపజీ షేర్ సింగ్. దీనికి కాలేజి అనే పిరుదుకూడా హైద్రాబాదు కూడ మొదటి

ప్రత్యేక రైల్వే మండలం
సికింద్రాబాదు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేయుటకు [illegible]

II. అభ్యర్థులు నిర్ణీతపారములో తమ దరఖాస్తులు చైర్మన్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్, ఫర్ కాంపౌండర్స్, ట్రయినింగ్ సుల్తాన్‌బజార్, హైద్రాబాద్ మరియు డైరెక్టర్, మెడికల్ సర్వీసెస్ కార్యాలయమునకు 20-3-1961 లోపున అందునట్లు పంపవలెను తరువాత వచ్చే దరఖాస్తులు అంగీకరించబడవు.

III. పరీక్షరుసుము రు. 12/- అభ్యర్థులు పరీక్షా రుసుమును ప్రభుత్వ (కె) ట్రెజరీ "ముఫసిల్ మెడికల్ మిస్ లేనియస్ XXVII పద్దు క్రింద" చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను రుసుము వాపసుయివ్వబడదు.

దరఖాస్తుదారు, గడువు వివరములతో నిర్ణయించబడి శిక్షణకోర్సు పూర్తి చేసినట్లు, ఫార్మసిస్టు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, హైద్రాబాద్ లేక కింగ్‌జార్జి ఆస్పత్రి, విశాఖపట్నం లేక గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి గుంటూరు నుండి సర్టిఫికేట్ పొంది దరఖాస్తుపెట్టజతపరుచవలెను దరఖాస్తుఫారము సమీపమున

పంత్‌మృతికి పలుచోట్ల శ్రద్ధాంజలి

జడ్‌చర్లలో

మార్చి 8వ సాయంత్రం 5గంటలకు తాలూకా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యమున కేంద్రహోంశాఖామాత్యులు పండిత గోవిందవల్లభపంతు మరణానికి విచారిస్తూ సంతాపసభ జరుపబడినది ఈసభకు శ్రీ .కొత్త కేశవులు (పంచాయతిసమితి అధ్యక్షులు) అధ్యక్షతవహించిరి. శ్రీయుతులు ఎస్. వి. పాటిల్, టి. కృష్ణమూర్తి ఉపాధ్యాయుడు కె. వి. రెడ్డి, బి. జంగయ్య (తాలూకా ప్రధానకార్యదర్శి) కె శ్రీరామన్ (హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు) శ్రీ పండితపంత్ మరణానికితీవ్రసంతాపము తెలుపుతూ ఉపన్యసించిరి. వారిఆత్మకు శాంతికలగాలని 2నిమిషములు మౌనముగా నిలబడి భగవంతుని ప్రార్థించిరి. తర్వాత శ్రీ జి. వెంకట్రావు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రతినిధి కృతజ్ఞతతో సభ సమాప్తిగావించబడినది. సమావేశంలో ఒకతీర్మానముకూడఆమోదించబడినది

కేశవగిరిలో

హోంమంత్రి శ్రీ పండితపంత్‌ను ఎరుగనివారుండరు ఆయన అనేకకష్టములను చిరునవ్వుతోఎదుర్కొని దేశమునకు స్వాతంత్ర్యముతెచ్చి ప్రశంసనీయమైన సేవచేస్తూ ప్రతియొక్కరి ప్రేమకు పాత్రుడై" భారతరత్న" బిరుదుపొందిన సుప్రసిద్ధ దేశభక్తుడు, స్వాతంత్ర్యవీరుడు, రచయిత వృద్ధ దేశవాయకులలో ఒకరైన శ్రీ పండితపంత్ పదునాల్గురోజులు మృత్యువుతో పోరాడి ఉన్నతవైద్య చికిత్స పొందికూడ చిట్టచివరకు శాశ్వతంగా కన్నుమూశారు. వారిఆత్మకు శాంతి, వారికుటుంబమునకు ధైర్యము ప్రసాదించుమని భగవంతుని ప్రార్థిస్తూ కేశవగిరి పౌరులు సంతాపతీర్మానం చేశారు.

కరీంనగర్‌లో

సుప్రసిద్ధ జాతి నాయకుడు, దేశీయాంగమంత్రి పండిత గోవిందవల్లభపంత్ 15దినముల అస్వస్థతతో బాధపడి తేది 7-3-61 నాడు మరణించటం భారతదేశ ప్రజలందరికిదుఃఖకారము స్వాతంత్ర్యసమరయోధుడు, అకలంక దేశభక్తుడు, త్యాగమూర్తి సాటిలేని పరిపాలనాదక్షుడు అయిన పంత్ మృతివలనమొత్తందేశానికి తీరనినష్టం కలిగినది. కరీంనగరం ప్రముఖులు యీ సమావేశంలో పంత్‌మృతికి అధిక సంతాపము తెలుపుచు వారిఆత్మకు శాంతిని మరియు వారికుటుంబానికి ఓర్పును చేకూర్చుగాతయని ప్రార్థించారు.

మంచిర్యాలలో

తేది 8-3-61వ మంచిర్యాల మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యమున కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ ఎ. హనుమాండ్లుగారి అధ్యక్షతన పండిత పంత్ నిర్యాణంపట్ల సంతాపసభజరిగింది వారి నిర్యాణం దేశానికిలోటని వారికుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానంచేశారు రెండు నిమిషములమౌనానంతరం,మండలకాంగ్రెస్ కమిటీకార్యదర్శి శ్రీగుండారాములు పండితపంత్ జీవితచరిత్రను వివరించి స్వాతంత్ర్యోద్యమాల్లో వారి అవిరళ కృషికి, కేంద్ర హోంమంత్రిగాపరిపాలనాదక్షతకు ఉపోద్ఘాతములర్పించారు సంతాపసూచకంగా బీటుమార్కెట్ దుకాణాలు, హోటళ్ళు కిళ్ళీదుకాణాలు, మున్సిపల్ ఆఫీసు ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడ్డాయి

దేవరకొండలో

దేవరకొండలో మార్చిన ఉదయం 10గంటలకు అదాలత్ ఆవరణలో న్యాయవాదులు శ్రీ కొండల్‌రావు గారి అధ్యక్షతన సమావేశమై శ్రీ పంత్ మృతికి సంతాపంప్రకటించారు. సభలో 2నిమిషములపాటు మౌనము వహించి పంత్ ఆత్మశాంతికై ప్రార్థించబడింది.

పండిత్‌జీ కాంగ్రెస్‌సంస్థలో పటిష్ఠతను సాధించడానికికృషిచేసినవ్యక్తియని, ఆయనమరణం దేశానికే పెద్ద నష్టము అని సంతాపతీర్మానంలో పేర్కొనైనది.

జహీరాబాద్‌లో

జహీరాబాద్ పౌరులు పండితపంత్ మృతికి సంతాపము తెలుపుటకు సమావేశమై ఒకతీర్మానముద్వారా విధారం వెలిబుచ్చి తర్వాత 2నిమిషాలపాటు మౌనంవహించనైనది.

సమావేశమునకు ఫౌజ్ పాలక సంఘాధ్యక్షులు శ్రీ ఇందర్‌రావు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు నరసింహారెడ్డి (బ్లాక్ సమితిఅధ్యక్షులు) పరమాచారి (మండల్ కాంగ్రెసుఅధ్యక్షులు), ఖాదర్ మొహియొద్దీన్ (మండల్ కమిటీ కార్యదర్శి), యాఖూబ్‌గోరి, హకీం అహమద్ మొహియొద్దీన్ పంత్ గుణగణాలను ప్రస్తుతిస్తూ ఆయనమరణం దేశమునకు తీరనిలోటని ప్రసంగించారు.

సాధనా సంఘం

సాధనాసంఘసభ్యులు పండితపంత్ మృతికిసంతాపం వెలిబుచ్చారు సర్దార్ పటేల్ తర్వాత దేశీయాంగ వ్యవహారాలమంత్రిగా శ్రీ పంత్ చూపిన ప్రజ్ఞ మరపురానిదని గుజరాత్‌ప్రగతి సమాజ్ (సుల్తాన్‌బజారు) ఒకతీర్మానంలో పేర్కొన్నది.

భవననిర్మాణ కార్మికుల సంతాపం

ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ కార్మికుల సంఘ కార్యనిర్వాహకవర్గం మొన్న శ్రీ డి. రామస్వామిఅధ్యక్షతన సమావేశమై పండితపంత్‌మృతికి సంతాపం తెలుపుతుఒకతీర్మానంచేసింది

హరిజనుల ఆశాజ్యోతి

శ్రీపంత్‌కు శ్రద్ధాంజలి

హబ్సిగూడా హరిజన బస్తీలో పండిత గోవిందవల్లభపంత్ మృతికి సంతాపాన్ని వెల్లడించుటకు శోకసభ శ్రీ కె.ఆర్. కృష్ణస్వామి నగర దళిత జాతి సంఘ కార్యదర్శి అధ్యక్షతన జరుపబడినది.

ఈసమావేశములో శ్రీ కె. ఆర్ సర్వేశ్వర్‌రావు హరిజన హౌసింగ్ సొసైటి కోశాధ్యక్షుడు ఉపన్యసించుతూ ఇలా అన్నారు. మన దేశానికి శ్రీగోవింద వల్లభపంత్‌లాంటి మహానాయకుల సేవ అవసరముండెనుకాని ఆయన మననుబీడి వెళ్ళిపోయినారు. వీరి మృతి కేవలము భారతీయులకే గాక ప్రపంచ ప్రజలెల్లరికి దుఃఖకరం

శ్రీ కె.ఆర్. కృష్ణస్వామిగారుతమ అధ్యక్షోపన్యాసములో హరిజనుల నిజమైన పరిస్థితులను ఆలోచించి వారికి ఎల్లపుడు పండిత్ పంత్ సరియైన సహాయముచేసే వారని ఆయన ఒక రాజకీయవేత్తయేకాకుండ మంచిరచయిత అని వారి భావములే దేశ సంఘటితత్వానికి తోడ్పడ్డాయనితలంటివారు చనిపోవుటవల్ల హరిజనుల ఆశాజ్యోతి అదృశ్యమైనదని అన్నారు.

శ్రీరత్నయ్య బస్తీదళితజాతిసంఘ ప్రెసిడెంట్ కృతజ్ఞతా సమర్పణ తర్వాత సభికులు రెండు నిమిషముల మౌనం పాటించారు.

ప్రత్యేక సంయుక్త వారం
పి. ఎస్. వి. పిక్చర్స్:
విప్లవ వీరుడు
(తెలుగు)
తా: అంజలీదేవి, జెమినిగణేశన్, కమలాలక్ష్మణ్, వీరప్ప, ఎమ్. ఎస్. రాజు.
సాగర్ - హైదరాబాద్
ఆటలు: 6-00, 9-30 గం:
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
వరంగల్
— ఈస్టు ఇండియా విడుదల.
(Trupix).

నేటినుండి 17 వ తేదీ వరకు
ప్రతిరోజు 2-30 లకు
ప్రత్యేక మ్యాటినీలు.
చిన్న కోడలు
సూర్యకుమారి, కృష్ణకుమారి.
కమల్
చాదర్‌ఘాట్, హైదరాబాద్.
(Nima)

18 వ సంయుక్త వారం
ఎన్. ఎ. టి. వారి
శ్రీసీతారామ కళ్యాణం
(తెలుగు)
కొద్దిరోజులుమాత్రమే.
కమల్ సెలెక్టు
హైదరాబాద్. బొల్లారం.
ఆటలు: 5-45, 9-30 గం:
9 వ వారం!
విజయ-హన్మకొండ.
5 వ వారం:
అశోక్ - నిజామాబాద్
— ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

4 వ సంయుక్త వారం



తా: కృష్ణకుమారి. సి.ఎస్. ఆర్, సూర్యకాంతం, నాగభూషణం, మాలిని.
రాహత్ — ముషీరాబాద్
చిత్రా — నికింద్రాబాద్
లక్ష్మి — వరంగల్
నేడు 2 ఆటలు: 6-00, మరియు 9-30.
(Trupix)
సుందర్ పిక్చర్స్ విడుదల.

నగర వార్తలు

వాన్ ధరల హెచ్చింపు

సికింద్రాబాదు వాన్ దుకాణాదార్ల సంఘ సభ్యులు అత్యవసరసమావేశము జరిపి మార్చి 10 వ తేదీ నుండి సాదా వాన్ అయిదు నయాపైసలు, శివాజీఖర్దా వాన్ ఏడు నయాపైసలు, స్పెషల్ మసాలా వాన్ ఏడు నయాపైసలకు అమ్మవలెనని నిర్ణయించారు.ప్రాథమిక సభ్యత్వరుసుము 50 నయాపైసలు కావించబడింది

శ్రీ వి. రాజారావుకు వీడ్కోలు

"సనత్‌నగర్ సాంస్కృతిక సంఘం" వ్యవస్థాపకులలో ముఖ్యులు, ప్రముఖ సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు అయిన శ్రీ వి రాజారావు ఉద్యోగ రీత్యా మంగళగిరి బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని మొన్న రాత్రి "బృందావన్ హోటల్" రూఫ్ గార్డెన్‌లో ఇంట నగరాలలోని కొన్ని సాంస్కృతిక సంఘాలు సంయుక్తంగా వీడ్కోలు సభ జరిపారు. వీడ్కోలు సభకు శ్రీ ఎస్. వి. రమణరావు అధ్యక్షతవహించారు శ్రీ లక్కాకుల సుబ్బారావు "జిజ్ఞాస సమితి" కార్యదర్శి, శ్రీ ఆర్. తిరుపతి, సుశీలా నికేతన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. శంకరసీతారామయ్య, అర్జున్, వెంకటేశ్వరరావు, గోపాలన్ ప్రభృతులు శ్రీ రావు గుణగణాలను కొనియాడారు.

శ్రీ రాజారావు ఉచితరీతిని మిత్రులకు కృతజ్ఞతలు తెలియ పరచారు. తరువాత విందు జరిగింది.

సికింద్రాబాదులో జూదర్లఅరెస్టు

సికింద్రాబాదు గణేశ్ దేవాలయం సమీపాన నిర్వహించ బడుతున్న జూదపు వ్యాపార కేంద్రంపై ఎ. సి పి. లియాఖత్ అలీఖాన్ ఆధ్వర్యాన పోలీసు సిబ్బంది ఆకస్మికంగా దాడిచేసి అక్కడవున్న 7గురిని అరెస్టు చేసింది.

అరెస్టు అయినవారిలో కొందరు రైల్వే ఉద్యోగులు ఉన్నారని జూదములో వినియోగించిన రూ. 176లను పోలీసు అధికారులు వశపర్చుకొన్నారని తెలుస్తున్నది.

కొండపల్లిలో పర్వమత మహా సభ

కొండపల్లి, మార్చి12

కృష్ణా జిల్లా కొండపల్లి గ్రామమున శ్రీ కమిలిబాబా ఆశ్రమములో ఫిబ్రవరి 25,26.27 తేదీలలో సర్వమత సమష్టి వైజ్ఞానిక మహాసభలు జరిగినవి, సభలకు హిందు, క్రైస్తవ, మహమ్మదీయ భక్తులెల్లరు ఆంధ్రదేశం నలుమూలలనుండి వచ్చిరి. త్రిమత సిద్ధాంతముల చిహ్నములుగల పతాకము ప్రతిష్ఠించిరి. సభలకు వచ్చిన భక్తులెల్లరకు అన్నదానము గావించబడెను. ఉపన్యాసకులు, గీతాపఠన సమాజములు, హరికథకులు, మహిళా సమాజములవారు వచ్చిరి. సభలో పాల్గొన్న భక్తులు సుమారు 20 వేల మందికి పైగా నుండవచ్చును. చివరిరోజు శ్రీ బాబాగారి ఉపన్యాస వాక్యములతో త్రిమత భక్తుల భజనలతో సభ సమాప్తమయ్యెను.

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘం

న్యూఢిల్లీ. మార్చి 12

ప్రస్తుతము ఇచట సమావేశమైన ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘం ఆసియా ఆర్థిక పరిస్థితులను గూర్చిన సాధారణచర్చలను నిన్న పూర్తిచేసింది. సోమవారం వాణిజ్య నివేదికపై పరిశీలనజరుగుతుంది.

క్షేత్ర ప్రచార విభాగపు సంచార ప్రదర్శన శకటం

కరీంనగర్, మార్చి 12

కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖకు చెందిన మద్రాసు ప్రాంతపు క్షేత్ర ప్రచార విభాగపు సంచార ప్రదర్శన శకటం కరీంనగర్ జిల్లా గ్రామాలలో తిరిగింది. ఎలిగందల గ్రామంలో పంచవర్ష ప్రణాళిక విశేషాలను ప్రదర్శన నిర్వాహకులు వివరించారు. క్షేత్ర విభాగపు ప్రచార శాఖాధికారి శ్రీ యం. పి. రాజన్, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ముద్దసాని రాంరెడ్డి ప్రజలకు ప్రణాళికకు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రజలకు సినిమా చూపబడింది. తర్వాత ప్రదర్శన వాన్ సిద్దిపేటకు వెళ్ళింది. —

మద్రాసు క్రైస్తవ కళాశాల హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవం

మద్రాసు, మార్చి 12

మద్రాసు క్రైస్తవ కళాశాల హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవ సమావేశము హిందీ ప్రచారసభ సంయుక్త కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య అధ్యక్షతన యీ నెల 8 వ తేదీన జరిగింది.

కళాశాల హిందీ ఉపన్యాసకులు శ్రీ కామాక్షిరావు అధ్యక్షులు శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యను వక్తలు శ్రీ ప్రయాగనాథ్ చతుర్వేదిని పరిచయం చేసిరి.

శ్రీ రాజగోపాల కృష్ణయ్య తమ అధ్యక్షోపన్యాసంలో మన దేశంలో ప్రాంతీయ భేదాలు ప్రాచీన కాలంలో ఉండేవి కావని రాజకీయాల మూలాన ఈ భేదాలు ఈ మధ్య ఎక్కువగా పెరిగినవనీ, ఈ భేదాలను పోగొట్టి దేశంలో సమైక్యత సాధించాలంటే, హిందీభాష ప్రచారం బాగా అవసరమనీ అన్నారు. దేశ భాషల సమాయం పొంది హిందీ రాజభాషగా రూపొంద వలసి యున్నదని ఆయన అన్నారు.

స్థానికవార్తలు

నిజామాబాదులో జరుగనున్న ఉర్దూ సదస్సు కార్యక్రమాన్ని రూపొందించుటకు అఖిలాంధ్ర ప్రదేశ్ "బజ్మెజిగర్" కార్యనిర్వాహక వర్గ సమావేశము మార్చి 21న హోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు గృహంలో ఏర్పాటు చేయబడినది

ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి

కార్యనిర్వాహక వర్గం మార్చి 18న సాయంత్రం 8 గంటలకు హిమాయత్ నగర్ నందలి ఎం. ఎల్. ఏ. లక్వార్టర్లకు ఎదురుగా నున్న మండలి భవనంలో సమావేశం కాగలదు.

ముగ్గురు భారతీయులకు టాగోర్ స్కాలర్ షిప్పులు

జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌లో టాగోర్ శతతమజయంతి ఉత్సవాలకు సన్నాహాలు

న్యూఢిల్లీ, మార్చి 12

భారతీయమహాకవిటాగోర్ శతతమ జయంత్యుత్సవాలు జరుపటానికి జర్మనీ ప్రజాస్వామ్య రిపబ్లిక్ చురుకుగా సన్నాహాలను జరుపుతున్నది ఈజయంత్యుత్సవాలు దేశమంతటా పెద్దఎత్తున జరుగుతాయనటానికి యెలాంటి సందేహమూలేదు. పలుచోట్ల జయంత్యుత్సవ సంఘాలు ఏర్పడినట్లు వార్తలు వస్తున్నాయి.

తూర్పు జర్మనీ ప్రభుత్వ ఉన్నత ప్రత్యేక విద్యాశాఖ ముగ్గురు భారతీయులకు ఐదు సంవత్సరాలపాటు టాగోర్ స్కాలర్‌షిప్పులను యివ్వటానికి నిర్ణయించిన దన్నది యీ వార్తలో ముఖ్యమైనది. ముగ్గురు భారతీయ విద్యార్థులూ జర్మనీ ప్రజాస్వామ్య రిపబ్లిక్ విశ్వవిద్యాలయాల్లో జర్మన్ భాషా తత్వశాస్త్రం, కళలు, చరిత్ర చదువుకోటానికి అవకాశం లభిస్తుంది. 1961 మే 7వ తేదీన భారత ప్రజలు, ప్రపంచంలోని సమస్త శాంతిప్రియ ప్రజలలోపాటు జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ ప్రజలు కూడా జరుపుకొనబోవున్న టాగోర్ శతతమజయంత్యుత్సవాలసందర్భంగా యీస్కాలర్‌షిప్పులు యివ్వబడుతున్నాయి.

మంత్రాలయంవద్ద కాజ్వే

హైదరాబాద్ మార్చి 11

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీఅల్లూరినత్యనారాయణరాజు నిన్న అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో యిచ్చిన సమాధానంలో కర్నూలుజిల్లాలోని "మంత్రాలయం" రైల్వేస్టేషన్ సమీపాన తుంగభద్రపై హైలెవెల్ కాజ్‌వే నిర్మించాల్సిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందనీఅంతరరాష్ట్రీయ ఆర్థిక ప్రాముఖ్యందృష్ట్యా రోడ్లఅభివృద్ధికై పెట్టేఖర్చుక్రింద దీనిమొత్తం ఖర్చు కేంద్రమే భరించవలసి వుంటుందని సూచించిందనీ తెలిపారు. ఈ సందర్భంలో కేంద్రంనుంచి వచ్చే జవాబుకొరకు రాష్ట్ర ప్రభుత్వం యెదురుచూస్తున్నదని పబ్లిక్ వర్క్సు మంత్రి తెలియచేశారు.

కర్నూలు హోటల్ వర్కర్సు యూనియన్

సర్వసభ్య సమావేశము

కర్నూలు, మార్చి 12

8-3-61 తేదీ రాత్రి 9 గంటలకు యూనియన్ కార్యాలయములో శ్రీ యస్. నాగప్ప గారి అధ్యక్షతన పట్టణ హోటల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశము జరిగినది. ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించియున్నారు.

1. మేరునగధీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, రాజకీయ ప్రజ్ఞా విజ్ఞానధురంధరుడగు శ్రీగోవింద వల్లభ పంత్‌గారు మరణించినందుకు తీవ్రసంతాపమును తెల్పుచూ ఆరునూర్ల హోటల్ వర్కర్లు నిలబడి రెండు నిమిషములు మౌనమువహించిశ్రద్ధాంజలి అర్పించియున్నారు.

2. కాంగో జాతీయప్రజలకు వెలుగు జ్యోతిని చూపించిన కాంగో ప్రజానాయకుడగు శ్రీలుముంబా హత్య గావింపబడినందుకు సంతాపమును వెల్లడించి హంతకులపట్ల తీవ్రనిరసనతెల్పియున్నారు.

3. కార్మికులకు బోనసు చెల్లించిన హోటల్ యజమానులకు కృతజ్ఞతలు తెల్పుచూ మిగతా యజమానులుఅదే విధముగ వర్తించి కార్మికుల న్యాయమైన హక్కులను గుర్తించవలయునని విజ్ఞప్తిచేసియున్నారు.

4 కొంతమంది హోటల్ యజమానులు, వర్కర్లపై రౌడీలనురెచ్చగొట్టుచున్నందుకు నిరసన తెల్పుచూ, కార్మికులను సానుభూతితో చూడవలయునని, శాంతియుతముగా సమస్యలు పరిష్కరించుకోవలయునని యజమానులకు విజ్ఞప్తి చేయడమైనది.

5 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈసంవత్సరము బడ్జెట్టులో దిక్కులేని వృద్ధులకు జీవన భృతికిగాను పింఛను ఇచ్చుటకు ఐదు లక్షలు కేటాయించినందుకు ప్రభుత్వమును అభినందించుచూతీర్మానించడమైనది.

శ్రీ గౌరీశంకర్ చేతి సబ్బుల పరిశ్రమ

కర్నూలు, మార్చి 12

ఆంధ్రప్రదేశ్ కుటీర చేతి సబ్బుల పరిశ్రమ సహకార సంఘముల రీజనల్ ఆర్గనైజరు, శ్రీ ఎ. యల్. విప్రసాదరావు యిక్కడ తయారుచేయబడు శ్రీ గౌరీశంకర్ వాన్ ఎడిబుల్ ఆయిల్ సబ్బు పరిశ్రమను తనిఖీచేసి. నాణ్యమగు వివిధ రకముల సబ్బులు తయారుచేయ బడుచున్నందుకు, సంతృప్తి నివెల్లడించియున్నారు.

ఈ పరిశ్రమకు కావలసిన, మూనె ముడిసరుకులు, నల్లమల అటవీ ప్రాంతములో ఎంతవరకు లభ్యము కాగలవో పరిశీలించుటకై, సబ్బు పరిశ్రమ చీఫ్ ప్రమోటరు శ్రీ కె లక్ష్మణ సింగ్ తాకూరుతో కలిసి, అత్మకూరు, బియర్‌లూటి. శివపురము, పర్యటించి, సబ్బుల పరిశ్రమకు కావలసిన ముడి మూనె విత్తులు. యిప్పకాయ కానుగకాయ; వేప, మొదలగువి కావలసినంత లభ్యము కాగలవని. వీనివలన, సబ్బుల పరిశ్రమలను ఎక్కువ అభివృద్ధికి తీసుకొనివచ్చుటకు అవకాశము కలదని తెల్పియున్నారు. అడవీ ప్రాంతములలో లభ్యము కాగల, ముడి మూనె విత్తులు వృథాగా పోకుండా, సద్వినియోగము చేసుకొనివ కొన్ని కుటీర చేతి పరిశ్రమల ప్రోత్సహించి కొంత పేదవారికి పనులు కల్పించవచ్చునని. యిటువంటి ముడిసరుకును, సహకార సంఘములకే కాంట్రాక్టుకు యివ్వవలయునని, ప్రభుత్వమునకు ఒక విజ్ఞప్తి చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ సైకిలురిక్షా ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్

విజయవాడ, మార్చి 12

కార్యదర్శి శ్రీశైలిళ్ళ నారాయణరావుగారు విజయవాడనుండి యిలా ప్రకటించుచున్నారు.

పై మహాసభలు హైదరాబాదు నగరంలో యీనెల 20, 21 వ తేదీలందు జరుగును. కావున ఆంధ్ర తెలంగాణా ప్రాంత అన్నిపట్టణగ్రామలోన్ సంఘ సభ్యులు విరివిగా దయచేసి సభలను జయప్రదం చేయగోరుచున్నాను.

కార్యాలయము అలిద్ రోడ్డులో దుర్గావిలాస్ భవనంలో యేర్పరచబడినది.

మంచిర్యాలకు అసిస్టెంట్ లోకల్ యింజనీరు ఆఫీసు తరలింపు

మంచిర్యాల, మార్చి 12

ఎన్నో సంవత్సరముల బట్టి. యీ జిల్లా తూర్పు ప్రాంతీయ తాలూకాల ప్రజలు ఎదురుచూచుచున్న, అసిస్టెంట్ లోకల్ యింజనీరు కార్యాలయం, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు పి. నరసారెడ్డిగారి కృషి ఫలితంగా, ఆదిలాబాద్ నుండి మంచిర్యాలకుతరలింప బడింది.

కరెంటు ఆపకుండా విద్యుత్తు తీగెలు మరమ్మత్తు

మద్రాసు సాంకేతికుల విజయం

మద్రాసు, మార్చి 12

మద్రాసు విద్యుచ్ఛక్తి శాఖ తాలూకు కొరత్తూర్ సబ్ స్టేషన్‌లో తీగెల మరమ్మత్తు చేయటంలో కొత్త "హాట్ లైన్ మెయింట్‌నెన్స్" పద్ధతిని ఉపయోగించారు. తీగెలలో గుండా బలమైన విద్యుత్తు కరెంటు ప్రవహిస్తుండగా, కరెంటు నిలిపి వేయకుండానే మరమ్మత్తు చేసే పద్ధతిని "హాటలైన్ మెయింట్‌నెన్స్ పద్ధతి" అంటారు. ఈ మధ్య పై సబ్ స్టేషన్ తీగెలలో గుండా 2,90,000 వోల్టు కరెంటు ప్రవహిస్తుండగానే ఈ పద్ధతి ననుసరించి మరమ్మత్తు చేశారు. ఇండియాలో ఇంత బలమైన కరెంటు ప్రవహిస్తున్న తీగెలను ఈ పద్ధతిలో మరమ్మత్తు చేయటం ఇదే మొదటి సారి.

మరమ్మత్తు కార్యక్రమంలో పాల్గొన్న అయిదుగురు సాంకేతికులు బెంగుళూరులో శిక్షణ పొందారు. ఈ శిక్షణ కేంద్రాన్ని భారత ప్రభుత్వపు కేంద్రజల, విద్యుచ్ఛక్తి కమిషన్ వారు, అమెరికా ప్రభుత్వం పంపిన టెక్నికల్ ఎడ్వయిజర్ సహాయంతో నిర్వహిస్తున్నారు. నేర్పుగా "హాట్‌స్టిక్స్" ఉపయోగించి నేటి మరమ్మత్తులో బలమైన కరెంట్ ప్రవహించే తీగెల ఇన్సులేటరు మార్చారు. ఈ "హాట్ స్టిక్స్" అంటే 5 మొదలు 12 అడుగుల పొడవుండే కొయ్య స్తంభాలు వీటికి పైభాగాన ఈ మరమ్మత్తు సమయంలో చేతుల్లాగా ఉపకరించే ఏర్పాట్లు ఉంటాయి. వీరు నేడు తీగెలకు ప్రమాదం ఉండనంత దూరంలో ఉంటారు.

ఈ మరమ్మత్తుకార్యం ఇండియాలో అమెరికా సాంకేతిక సహకార సంస్థ (టి. సి. ఎం.) సలహాదారు ఫ్రేడ్ స్పార్క్స్ పర్యవేక్షణ క్రింద జరిగింది ఈ కార్యక్రమాని, తిలకించినవారిలో మద్రాసు ఎలెక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్ వి. పి. అప్పాదురై, మద్రాసు రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డు చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్ ఎఫ్. ఫ్రేజర్ ఎం. ఇ. ఎస్. పంపిణీ విభాగంలో సూపరింటెండింగు ఇంజనీరు జి. ఎస్. రామయ్యర్ ఉన్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరా నిల్పివేయకుండానే కరెంటు తీగెల మరమ్మత్తు చేసే కొత్త పద్ధతిని ఈ విధంగా భారతీయ సాంకేతికులు అనులులో పెట్టి చూపారు. బలమైన కరెంటు ప్రవహించే తీగెల జోలికి పోవటం చాల ప్రమాదకరం మామూలుగా అయితే కరెంటు ఆపివేసి ఈ మరమ్మత్తులు చేస్తారు ఇందువల్ల ఫ్యాక్టరీలు, పరిశ్రమలు నష్టపడవలసి వస్తుంటుంది.

ఉటువంటి నష్టాన్ని నివారించే ఒక పద్ధతిని అమెరికాలో కనిపెట్టారు. ఎంత బలమైన కరెంటు ఉన్న తీగెలనైనా కరెంటు ఆపకుండానే మరమ్మత్తు చేయవచ్చును.

ఇందుకు గాను బాగా ఎండిన కొయ్య స్తంభాలు (హాట్ స్టిక్స్) ప్రత్యేకంగా ఇన్సులేట్ చేసిన ప్లయర్లు మంకీ స్పానర్లు, వగైరా పరికరాలు ఉపయోగిస్తారు. పనిచేసేవారు ఇన్సులేట్ చేసిన గ్లోవులు, మందపాటి బూట్లు ఉపయోగిస్తారు. వీటితో ఈ పనివారు ఎంత బలమైన కరెంటు ప్రవహించే తీగెలనైనా మరమ్మత్తు చేయగల్గుతారు. కరెంటు ఆపనక్కర్లేదు. 4, 40, 000 వాల్టు కరెంటు ప్రవహిస్తున్నా సరే మరమ్మత్తు చేయవచ్చును. బెంగుళూరులోను, పంజాబు రాష్ట్రంలో గంగూవాల్‌లోను ఈ శిక్షణ కేంద్రాలున్నవి, వీటికి అమెరికా సాంకేతిక సహకార సంస్థ తోడ్పడుతున్నది. దేశం అంతటి నుంచి వచ్చిన వారికి ఇక్కడ అరు నెలలు శిక్షణ గరుపుతారు. ఇంతవరకు 153 మంది ఈ శిక్షణ పూర్తిచేశారు. వీరిలో 18 మంది మద్రాసు రాష్ట్రానికి చెందినవారు.

కొరత్తూర్ సబ్ స్టేషన్‌లో నేటి మరమ్మత్తులకు ఉపయోగించిన పరికరాలు 4,000 రూపాయలకు పైగా ఖరీదు చేస్తాయి. అమెరికన్ టి.సి.ఎం సంస్థ ఇటువంటి 11 సెట్లు కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్‌కి ఉచితంగా లభింపజేసింది.

మరమ్మత్తులను పర్యవేక్షించిన 38 ఏళ్ళ యువకుడైన ఫ్రెడ్ స్పార్క్స్ 1958 నుంచి ఇండియాలో ఉంటున్నాడు. ఈయనకు ఈ పనిలో 18 ఏళ్ళ అనుభవం ఉన్నది. షికాగోలోని ఎల్. ఎస్. మయర్స్ కంపెనీకి చెందిన వ్యక్తి.

సూరత్‌లో వైద్యకళాశాల

అహమదాబాదు, మార్చి 12

తృతీయ ప్రణాళికా కాలమందు సూరత్‌లో ఒక వైద్య కళాశాలను స్థాపించుటకు గుజరాత్ ప్రభుత్వము నిశ్చయించినట్లు అధికార రీత్యా తెలిసింది.

బాలబాలికలకు నిర్బంధ సైనిక శిక్షణ

జనరల్ కరియప్ప అభ్యర్థన

కలకత్తా, మార్చి 12

భారత మాజీ సర్వసేనాని జనరల్ కె.ఎం. కరియప్ప దేశములో బాలబాలికలకు నిర్బంధంగా సైనికశిక్షణ యిచ్చే విధానం పెట్టవలసిన అవసరమేర్పడిందని, దానిద్వారా వారు సైనిక మానసిక శారీరక దార్ఢ్యమునుపొందే వీలేర్పడుతుందన్నారు.

సైనిక అధికారులిచ్చే ఆదేశాల దృష్ట్యా 1938 నుంచి భారత దేశపు సైనిక బలగాలకు బాధ్యతల నప్పగించి బాగా యెక్కువైనదనిజనరల్ కరియప్ప చెప్పారు. రెండవ ప్రపంచయుద్ధము దేశ విభజన, కాశ్మీర్ నాగాలాండ్ వ్యవహారాలు, కొరియా, గోవా ప్రాంతం ఇండోచైనాలకు సంబంధించిన సమస్యలలోను, ప్రస్తుతం కాంగో విషయంలోను భారత సైనికబలాలు వెల్పివనిచేయవలసిఉంటున్నదన్నారు. నిధాలమైవున్న దేశం మేలుకొని, తన ముందున్న సమస్యలను అర్థంచేసుకొని తన బిడ్డలు ఆడ, మగ భేదంలేకుండా అందరు క్రమశిక్షణపొంది మంచి శరీర పుష్టివముము పెంపొందించుకొనుటకు వీలు కల్పించాలన్నారాయన. —

గద్వాల తాలూకా, రాజకీయ బాధితుల సమావేశం

గద్వాల, మార్చి 12

మార్చి 6 న శ్రీ పి. బొజ్జయ్య నాయుడు, చైర్మెన్ పురపాలక సంఘము గద్వాలవారి అధ్యక్షములో, తాలూకా రాజకీయ బాధితుల సమావేశము జరిగినది. యీ సమావేశమునకు, 86 గురు సభ్యులు విచ్చేసి యుండిరి, ప్రభుత్వము రాజకీయ బాధితులకు సహాయ పడదలచిన భూములు, గద్వాల రెవెన్యూ అధికారులు యింతవరకు, అలాట్ చేయక పోవడమును గురించి, ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకుగాను, శ్రీ గోవిందరెడ్డి రెవెన్యూ శాఖా మాత్యులను, కె. వి. రంగారెడ్డిగారి తావునకు 10-3-61 వ తేదీన, వెళ్ళి రాజకీయ బాధితుల కష్టములను గురించి, ఒక ప్రతినిధి వర్గము వెళ్ళి మంత్రి వర్యులతో నివేదించుటకు తీర్మానించినది. మరియూ, గద్వాల తాలూకా; రాజకీయ బాధితుల, కమిటి నొకదానిని యీ సమావేశము నందు యెన్నుకొనిరి. యీ కమిటికి.

శ్రీ గురులింగప్ప అధ్యక్షులు, శ్రీ కె. వర్సప్ప ఉపాధ్యక్షులు, శ్రీ పట్టాభిరామయ్య కార్యదర్శి, పి చోళప్